విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394
సంప్రదించగలరు
ఎడిటర్
చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 18 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | 30 మంగళవారం ఏప్రియల్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE -18 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 30 TUESDAY APRIL 2024 | PAGES : 8 | Rs :2-00

# వీధి వ్యాపారిని కలిసిన మోదీ.. ఈ మోహిని గౌడ గురించి తెలుసా?



న్యూఢిల్లీ : ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ తాజాగా ఓ వీధి వ్యాపారితో ముచ్చటించారు. కర్ణాటక లోని సిరసి పర్యటనకు వెళ్లిన ప్రధాని..అక్కడ స్థానికంగా పండ్లు విక్రయించుకునే మోహిని గౌడ అనే మహిళతో మాట్లాడారు. స్వచ్ఛభారత్ కోసం ఆమె చేస్తున్న పనిని కొనియాడారు.

ఎవరీ మెహిని గౌడ..: మోహిని స్వస్థలం ఉత్తర కన్నడ జిల్లా అంకోలాకు చెందిన హాలక్కి ప్రాంతం. అంకోలా బస్టాండ్‌లో ఆమె బుట్టలో పండ్లు విక్రయించుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. అందరిలాగా కవర్లలో కాకుండా ఆకుల్లో పండ్లను అమ్ముతున్నారు. కొందరు ప్రయాణికులు పండ్లను కొని తిన్న తర్వాత ఆకులను అక్కడే పడేసి వెళ్లిపోవడం మోహిణి చాలాసార్లు గమనించారు. ఎవరికో చెప్పడం ఎందుకని భావించిన ఆమె ఆ వ్యర్థాలను తానే సేకరించి చెత్త బుట్టలో వేయడం మొదలుపెట్టారు. చెట్ల నుంచి రాలిన ఆకులనూ ఊడ్చి పడేస్తున్నారు.

ఈ పానీపూరీ మోదీ చాలా నీట్ గురూ : కొద్ది రోజుల క్రితం ఆదర్శ్ హెగ్డే అనే వ్యక్తి ఆమె చేస్తున్న పనిని చూసి వీడియో తీసి సోషల్‌మీడియాలో పోస్ట్ చేశారు. అది కాస్తా వైరల్‌గా మారింది. ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా కూడా ఆ వీడియోను రీపోస్ట్ చేస్తూ మోహినిని ప్రశంసించారు. దేశాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న నిశ్శబ్ద హీరోలు వీరేనంటూ కొనియాడారు.ఎలాంటి స్వార్థం లేకుండా, ఏ ఫలితాన్నీ ఆశించకుండా ఆమె చేస్తున్న ఈ పని నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది. మోహిని గురించి తెలుసుకున్న ప్రధాని మోదీ గురువారం సిరిసి పర్యటన సమయంలో ఆమెను హెలిప్యాడ్ వద్ద కలిశారు. స్వచ్ఛ భారత్ కోసం ఆమె చేస్తున్న కృషి నేటితరానికి స్ఫూర్తి దాయకం అని కొనియాడారు. ఈ వీడియోను ఆదర్శ్ హెగ్డే 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

# వైఎస్సార్సీపీ స్టార్ క్యాంపెయినర్లుగా సామాన్యులే-జాబితా చూశారా ?

అమరావతి:ఏపీలో వచ్చే ఎన్నికల్లో సామాన్యులే తమ ప్రచారకర్తలంటూ పదే పదే చెప్పిన సీఎం జగన్ అన్నంత పనీ చేశారు. అందరి అంచనాలను తలకిందులు చేస్తూ.. సామాన్యులను స్టార్ క్యాంపెయినర్లుగా ఎంపిక చేసి ఎన్నికల సంఘానికి జాబితా పంపింది.వీరంతా వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల లబ్దిదారులే కావడం విశేషం.వీరిని జనంలోకి పంపడం ద్వారా సంక్షేమ పథకాలు పొందిన ఇతరులను పూర్తిస్థాయిలో పార్టీవైపు మళ్లించడమే దీని లక్ష్యంగా భావిస్తున్నారు.ప్రతి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ తన స్టార్ క్యాంపెయినర్లను ఎన్నికల కోసం సిద్ధం చేసింది. ఈ మేరకు మొదటి జాబితా రూపంలో 12 మంది రాష్ట్ర స్థాయిలో స్టార్ క్యాంపెయినర్ల జాబితాను వైఎస్సార్ సీపీ ఎన్నికల కమిషన్ కు అందించింది. ఈ మేరకు జిల్లా, నియోజకవర్గం, మండల, గ్రామా స్థాయిలో స్టార్ క్యాంపెయినర్లు ఎన్నికల ప్రచారంలో దర్శనమివ్వనున్నారు.ఈ నెల 28 వ తేది నుంచి




వైఎస్సార్ సీపీ చేపడుతున్న జగన్ కోసం సిద్ధం ఎన్నికల ప్రచారంలో స్టార్ క్యాంపెయనర్లు పాల్గొననున్నారు.వైసీపీ స్టార్ క్యాంపెయినర్లుగా ఎంచుకున్న సామాన్యుల జాబితాలో తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి సిటీకి చెందిన ఎ. అనంతలక్ష్మి, నెల్లూరు జిల్లాకు చెందిన అన్వర్, ఎన్టీఆర్ జిల్లా కొండపల్లికి చెందిన ఈశ్వరి, కృష్ణాజిల్లా అవనిగడ్డకు చెందిన పండలనేని శివప్రసాద్, అనకాపల్లి జిల్లా మల్లవీధికి చెందిన కటారి జగదీష్ వంటి వారున్నారు. వీరంతా ఇప్పటికే విజయవంతంగా వైసీపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకుంటున్న వారే.సీఎం జగన్ ప్రవేశపెట్టిన పథకాలు పేద కుటుంబాల్లో ఆర్థిక భరోసాను నింపి ఆయా కుటుంబాలు నిలదొక్కుకునేలా చేసి రోజు వారీ ఆదాయం సంపాదించునేలా చేశాయని వీరు చెప్తున్నారు. పేదలను పేదరికం నుంచి తప్పించి మెరుగైన జీవితం కల్పించాలనే సీఎం జగన్ ఆలోచనకు సంపూర్ణ మద్ధతు ఇస్తున్నట్లు వీరు చెప్తున్నారు. అందుకే సీఎం జగన్ కోసం స్థార్ క్యాంపెయినర్ గా పనిచేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.మరో పదేళ్లలో ప్రభుత్వ పాఠశాలల నుంచి బయటికి వచ్చే వారితో రాష్ట్రం మరో ఎత్తుకు ఎదగనుందని, వారి ఇంగ్లీష్ చదువులతో సాధించే ఉద్యోగాలతో కొన్ని లక్షల కుటుంబాల తలరాత మారిపోనుందని వీరు చెప్తున్నారు. నవరత్నాలతో ప్రతి ఒక్కరి జీవితాల్లో ఒక అడుగు ముందుకు వేయడానికి భరోసా లభించిందని, ప్రభుత్వాన్ని ప్రతి గ్రామానికి తెచ్చిన సీఎం జగన్ మద్ధతిస్తూ స్టార్ క్యాంపెయినర్ గా పనిచేసేందుకు సిద్ధమయ్యామని వారు చెప్తున్నారు. సీఎం జగన్ రాష్ట్ర భవిష్యత్తును మారుస్తున్న నాయకుడని తాము నమ్ముతున్నామంటున్నారు.

# ఫలించని ప్రయత్నాలు, బరిలో రెబల్స్ : కూటమిలో టెన్షన్ , ఎవరెక్కడ..!

అమరావతి : ఏపీలో ఎన్నికల సమరం హెూరా హెూరీగా మారుతోంది. ఎన్నికల ప్రక్రియలో మరో కీలక ఘట్టం మగిసింది. నామినేషన్ల ఉప సంహరణ గడువు ముగిసింది. ఏ నియోజకవర్గంలో ఎంత మంది పోటీలో ఉన్నారో స్పష్టత వచ్చింది.టీడీపీ కూటమి నుంచి కీలక నియోజకవర్గాల్లో రెబల్స్ బుజ్జగింపులు ఫలించలేదు. దీంతో,వారు బరిలో నిలిచారు. ఇదే అంశం ఇప్పుడు కూటమిలో టెన్షన్ మొదలైంది. కొందరు నేతలు మాత్రం చివరి నిమిషంలో తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు.

**ముగిసిన ఉపసంహరణ గడువు :** టీడీపీ కూటమిలో కొత్త ఆందోళన మొదలైంది. మొత్తం 25 ఎంపీ స్థానాల్లో 1103 నామినేషన్లు దాఖలయ్యాయి. కాగా, 291 నామినేషన్లు తిరస్కరించారు. ఫలితంగా చివరకు 771 మంది తుది పోరులో పోటీ పడుతున్నారు. అదే విధంగా 175 అసెంబ్లీ స్థానాలకు 4189 మంది నామినేషన్లు దాఖలు చేసారు. వారిలో 53 మంది తమ నామినేషన్లను ఉప సంహరించుకున్నారు. 1677 నామినేషన్లు తిరస్కరణ గురయ్యాయి. కాగా, టీడీపీ నుంచి ముఖ్య నేతల బుజ్జగింపు ఫలితంగా నూజివీడు నుంచి ముద్రబోయిన వెంకటేశ్వర రావు, మాడుగుల నుంచి పైలా ప్రసాద్, మడకశిర నుంచి సునీల్ కుమార్ తమ నామినేషన్లను




ఉపసంహరించుకున్నారు. కానీ, మరి కొన్ని కీలక నియోజకవర్గాల్లో మాత్రం రెబల్స్ పోటీలో నిలిచారు.

**బరిలో రెబల్స్:** అందులో ప్రధానంగా విజయనగరం అసెంబ్లీ స్థానం నుంచి మీసాల గీత పోటీలో ఉన్నారు. అక్కడ మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతి రాజు కుమార్తె పోటీ చేస్తున్నారు. విజయనగరం సీటు ఆశించిన గీతకు టికెట్ దక్కలేదు. పార్టీ బుజ్జగించే ప్రయత్నం చేసినా ఫలించ లేదు. దీంతో..గీత స్వతంతర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసారు. తుది పోటీలో తల పడుతున్నారు. అదే విధంగా ఉండి నియోజకవర్గంలోనూ టీడీపీ రెబల్ పోటీలో ఉన్నారు. అక్కడ టీడీపీ నుంచి గతంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కలవపూడి శివరామ రాజు టీడీపీ నుంచి సీటు రాకపోవటంతో తొలుత స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసారు. అక్కడ నుంచి రఘురామ రాజు టీడీపీ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు.

**కూటమి నేతల్లో టెన్షన్ :** ఉండి నుంచి ప్రస్తుతం ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. దీంతో..అక్కడ పోటీ ఇప్పుడు ఆసక్తి కరంగా మారుతోంది. రాజాం నుంచి జనసేన కు చెందిన రెబల్ అభ్యర్థి రేసులో నిలిచారు. ఇక..ఉమ్మడి అనంతపురం జిల్లాలో కీలక నియోజకవర్గంగా ఉన్న రాప్తాడులోనూ టీడీపీ రెబల్ పోటీలో ఉన్నారు. అక్కడ టీడీపీ నుంచి పరటాల సునీత పోటీ చేస్తున్నారు. టీడీపీ రెబల్ గా ప్రొఫెసర్ రాజేష్ నామినేషన్ దాఖలు చేసారు. ఆయనతో మంత్రాంగం చేసినా ఫలించ లేదు. దీంతో..ఆయన తుది రేసులో నిలిచారు. ప్రతీ నియోజకవర్గంలో గెలుపు కీలకంగా మారుతున్న సమయంలో రెబల్స్ పోటీలో నిలవటం ఎన్నికల ఫలితాల పై ఎలాంటి ప్రభావం చూపుతుందనే ఉత్కంఠ మొదలైంది.

# జనసేనకు షాక్ -రెబెల్స్, ఇండిపెండెంట్లకు గాజు గ్లాసులు..!



అమరావతి: ఏపీలో జరుగుతున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో జనసేన పార్టీకి షాక్ తప్పేలా లేదు. తమకు గతంలో కేటాయించిన గాజు గ్లాసు గుర్తును తాము ఈసారి పోటీ చేయని స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులకు, ఇతర చిన్నా చితకా పార్టీలకు కేటాయించవద్దంటూ ఈసీని అభ్యర్థించింది.అయితే ఈసీ నుంచి ఈ మేరకు ఊరట లభించిందని భావిస్తున్న తరుణంలో ఇవాళ నామినేషన్ల ఉపసంహరణ తర్వాత పలువురు ఇండిపెండెంట్లకు గాజు గ్లాస్ గుర్తు కేటాయిస్తోంది.జగ్గంపేట నియోజకవర్గంలో జనసేన రెబెల్ అభ్యర్థిగా బరిలోకి దిగిన సూర్యచంద్రకు ఈసీ ఇవాళ గాజు గ్లాసు గుర్తు కేటాయించింది. నిబంధనల ప్రకారమే తాము సూర్యచంద్రకు గాజుగ్లాస్ కేటాయించినట్లు అధికారులు చెప్తున్నారు. ఇక్కడ టీడీపీ అభ్యర్థి పోటీలో ఉన్నారు. అలాగే విజయవాడ ఎంపీ సీటులో నవతరం పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన యనమండ్ర కృష్ణ కిషోర్ కు సైతం గాజు గ్లాసు గుర్తు కేటాయించినట్లు తెలుస్తోంది.

# సిబ్బంది ఉన్నా ఇంటింటికీ పింఛను ఎందుకివ్వరు?



గూడూరు: వైకాపా కుట్రలు, కుతంత్రాల్లో అధికారులు కూడా భాగస్వామ్యం కావడం దురదృష్టకరమని తెదేపా అధినేత చంద్రబాబు (%జష్ట్రుఅంతీుఎుఎబ%) అన్నారు. పింఛన్ల నగదును బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామంటున్నారని..మండుటెండల్లో వృద్ధులను బ్యాంకుల చుట్టూ తిప్పడం సబబా అని ప్రశ్నించారు. కర్నూలు జిల్లా గూడూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.లబ్ధిదారులకు ఇంటి వద్దే పింఛన్లు ఇవ్వాలని తాము గట్టిగా డిమాండ్ చేశామని చంద్రబాబు గుర్తుచేశారు. ప్రభుత్వ సిబ్బంది ఉన్నా ఇంటింటికీ పింఛను ఎందుకు ఇవ్వలేకపోతున్నారని నిలదీశారు. ఎన్నికల అధికారులు చెప్పినా రాష్ట్ర అధికారులు వినే పరిస్థితి లేకుండా పోయిందని.. కుంటి సాకులతో తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆక్షేపించారు. ఒక పార్టీ, ఒక వ్యక్తి ప్రయోజనాల కోసం పనిచేసే అధికారులు ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమన్నారు. పింఛను తీసుకునేందుకు వెళ్లే క్రమంలో ఏ ఒక్కరు చనిపోయినా రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యతని హెచ్చరించారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరగాలని.. తప్పుడు రాజకీయాలు చేసి నాటకాలు ఆడొద్దని ఆగ్రహం వ్యక్తం చేశారు."బ్యాంకుల్లో నగదు జమ చేస్తే తీవ్రమైన ఎండలో వృద్ధులు ఎలా వెళ్తారు?గత నెలలో సచివాలయాల చుట్టూ తిప్పించారు.. ఇప్పుడు బ్యాంకుల చుట్టూ తిప్పిస్తున్నారు. కుంటిసాకులతో వృద్ధులను ఇబ్బంది పెడుతున్నారు. బ్యాంకు ఖాతాల వివరాలు లేవని గత నెలలో చెప్పారు..

# ప్రధానిగా రాహుల్ ప్రమాణం.. ఏఐ క్లిప్ వైరల్

దిల్లీ: 'ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్' (ఏఐ) టెక్నాలజీతో రూపొందుతున్న డీప్‌ఫేక్ వీడియోలు, ఆడియోలు ఇటీవల కలకలం సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే.ఈ క్రమంలోనే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కి చెందిన ఆడియో క్లిప్ ఒకటి వెలుగులోకి వచ్చింది. ఆయన దేశ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేస్తున్నట్టు అందులో వినిపిస్తోంది. ఆ వాయిస్‌కు తగ్గట్టుగా మ్యూజిక్, దిల్లీలోని ఎర్రకోట దృశ్యాలను జత చేసి.. హస్తం పార్టీ మద్దతుదారులు దానిని షేర్ చేశారు. "ఆ రోజు త్వరలో రానుంది. జూన్ 4న రాహుల్ ప్రధాని అవుతారు'' అని వ్యాఖ్యలు జోడించారు.సార్వత్రిక ఎన్నికల ఓటింగ్ జరుగుతోన్న సమయంలో ఆ ఆడియో నెట్టింట్లో చక్కర్లు కొట్టడం గమనార్హం. కొన్ని డిటెక్షన్ టూల్స్



దానిని ఏఐ వాయిస్ క్లోన్ అని నిర్ధారించాయి. మొత్తం ఏడు దశల్లో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరగనుంది. జూన్ 4న ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఇదిలాఉంటే.. ఇటీవల కూడా కొందరు ప్రముఖ నటులు ఫలానా పార్టీల తరఫున ప్రచారం చేస్తున్నట్లుగా వీడియోలు వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. తర్వాత అవి నకిలీవని వెల్లడయ్యాయి. వాటి కట్టడికి ఓవైపు కేంద్రం, మరోవైపు సామాజిక మాధ్యమ సంస్థలు చర్యలు చేపడుతున్నా.. నకిలీల బెడద తప్పట్లేదు. ఇక ఎన్నికల సమయంలో ఇలాంటివి మరింత ప్రమాదకర పరిస్థితులకు దారితీసే అవకాశముందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. సార్వత్రిక ఎన్నికలు ముగిసిన వెంటనే ఏఐ నియంత్రణకు చట్టం తీసుకొచ్చేలా చర్యలు ప్రారంభిస్తామని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

# వ్యక్తుల ప్రయోజనాల కోసం సుప్రీంకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వమా ?

న్యూఢిల్లీ : సందేశ్‌ఖాలీ ఆగడాలపై దర్యాప్తు విషయంలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు మందలించింది. వ్యక్తుల ప్రయోజనాలు కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానాన్ని ఎలా ఆశ్రయిస్తుందని ప్రశ్నించింది.సందేశ్‌ఖాలీ అంశంలో సీబీఐ దర్యాప్తుపై స్టే ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ బీఆర్ గవయ్, జస్టిస్ సందీప్‌మెహతా నేతృత్వంలోని బెంచ్ విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది.దీనిపై పశ్చిమబెంగాల్ తరఫున హాజరైన న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. "ఈ కేసు విచారణ సందర్భంగా హైకోర్టు కొన్ని వ్యాఖ్యలు చేసింది. ఇవి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉండటంతో స్పందించాం. నాడు హైకోర్టు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర ప్రభుత్వ వ్యవస్థ నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేవిగా ఉన్నాయి. ఎటువంటి మార్గదర్శకాలు జారీ చేయకుండానే సీబీఐ దర్యాప్తునకు సహకరించాలని పేర్కొంది" అని తెలిపారు. దీనిపై సుప్రీం స్పందిస్తూ.. హైకోర్టు వ్యాఖ్యలతో బాధపడితే రికార్డుల నుంచి ఆ వ్యాఖ్యలను తొలగించాలని కోరవచ్చని న్యాయస్థానం సూచించింది. అనంతరం వేసవి సెలవుల తర్వాత వాదనలు వింటామని పేర్కొంది.ప్రస్తుతం సందేశ్‌ఖాలీలో



ఈడీపై దాడి కేసును సీబీఐ దర్యాప్తు చేస్తోంది. అదే సమయంలో అక్రమంగా వ్యవసాయ భూములను ఆక్రమించుకొని చేపల చెరువులుగా మారుస్తుండటం, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడిన ఘటనలపై కూడా విచారణ చేస్తోంది.రేషన్ బియ్యం కుంభకోణం' కేసులో నిందితుడిగా ఉన్న షాజహాన్ షేక్ ఇంట్లో తనిఖీల కోసం వెళ్లిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బృందంపై ఆయన అనుచరులు జనవరి 5న దాడి చేసిన విషయం తెలిసిందే. నాటినుంచి షాజహాన్ కనిపించకుండా పోయారు. ఆయన్ని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సందేశ్‌ఖాలీ ప్రాంత ప్రజలు హింసాత్మక నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలో షాజహాన్‌పై అత్యాచార ఆరోపణలు చేస్తూ స్థానిక మహిళలు చేసిన ఆందోళన దుమారం రేపింది.

# దేవుడు న్యాయం పక్షానే ఉంటాడు: బ్రదర్ అనిల్

బద్వేల్: దేవుడు ఎవరికీ అన్యాయం చేయడని, న్యాయం పక్షానే ఉంటాడని బ్రదర్ అనిల్ అన్నారు. ఒకరిపై ఒకరు అభాండాలు వేసుకోవడం సరికాదన్నారు. డబ్బుతో అసత్యాన్ని సత్యం చేయలేమన్నారు.వైఎస్ఆర్ జిల్లా బద్వేల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొందరు డబ్బు, పదవి కోసం అమ్ముడుపోతారని వ్యాఖ్యానించారు. తప్పును కప్పిపుచ్చుకోవడం కూడా దేవుడి దృష్టిలో తప్పేనని చెప్పారు."ఎవరేం చేసినా వారి మనసుకు, మనిషికి తెలుస్తుంది. ఎవరికీ చెడు, అన్యాయం చేయొద్దు. న్యాయమే చేయాలి. ఎన్నికల్లో ఎవరు గెలిచినా వ్యక్తిగతంగా తీసుకోవద్దు. న్యాయం చేయడానికి దేవుడు అధికారం ఇచ్చాడు. దానిని సరైన రీతిలో వినియోగించాలి. రాజకీయంలో న్యాయం, అన్యాయం ఉంటుంది. అన్యాయం చేసినవారికి శిక్ష తప్పదు. ఇక్కడ మేనేజ్ చేసుకున్నా, దేవుడి దగ్గరికి వెళ్లాక శిక్ష తప్పదు" అని అనిల్ అన్నారు.

**వివేకా మంచి నేత :** మాజీ మంత్రి వివేకా హత్యపైనా బ్రదర్ అనిల్ స్పందించారు. ఆయన్ని హత్య చేయడం చాలా బాధాకరమన్నారు. ఆయన చాలా



మంచి నాయకుడని, వైఎస్ఆర్ హైదరాబాద్‌లో ఉన్న సమయంలో ఇక్కడి వ్యవహారాలన్నీ చక్కదిద్ది, ఆయనకు కుడి భుజంగా వ్యవహరించే వారని చెప్పారు. వివేకా హత్యలాంటి ఘటనలు ఎవరి విషయంలోనూ జరగకూడద న్నారు.ఎప్పటికీ న్యాయానిదే విజయమని, డబ్బు వ్యామోహంతో కక్కుర్తి పడవద్దని రాజకీయ నాయకులను, ప్రజలను కోరారు. రాజు మంచిగా ఉంటే ప్రజలు మంచిగా ఉంటారన్న ఆయన.. చిత్తశుద్ధితో వస్తే అందరికీ మేలే జరుగుతుందన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో సరైన నాయకుడిని ఎంచుకోవాలని పిలుపునిచ్చారు.

# ఎడిటోరియల్

## మానవతకు 200 రోజుల మచ్చ

ఒకటీ, రెండూ కాదు... ఆరు నెలలు దాటింది. మంగళవారంతో ఏకంగా రెండు వందల రోజులు గడిచిపోయాయి. అయినా, పాలెస్తీనాపై ఇజ్రాయెల్ దాడులు ఆగడం లేదు. సంక్షోభానికి పరిష్కా రమూ కనిపించడం లేదు. సామూహిక సమాధులు, కూలిన ఆస్పత్రులు, శిథిలాల కుప్పగా మారిన భవనాలు, ప్రాణాలు పోయిన వేలాది జనం, ప్రాథమిక వసతులు పూర్తి విధ్వంసంతో పాలెస్తీనా బావురుమంటోంది. తీవ్రవాద హమాస్ బృందం తమపై ఆకస్మికంగా దాడి చేసి, 250 మందిని బందీలుగా చేసుకొని, 1200 మంది ప్రాణాలు తీసినందుకు బదులుగా గత అక్టోబర్ 7న సైనిక చర్యకు దిగిన ఇజ్రాయెల్ వైమానిక దాడులు కొనసాగిస్తూనే ఉంది. గాజాలోని 23 లక్షల జనాభాలో దాదాపు 85 శాతం మంది ఇళ్ళు వదిలి పారిపోయారు. హమాస్ ఏరివేతకని చెబుతూ మొదలుపెట్టిన ఈ పాశవిక, ప్రతీకార దాడిలో ఇప్పటికి 14 వేల పైచిలుకు పసిపిల్లలతో సహా 34 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని లెక్క. నిజానికి, ఆ సంఖ్య ఇంకా ఎక్కువేనని సహాయక సంస్థల అంచనా. గాజా భూఖండపు ఉత్తర ప్రాంతంపై ఇటీవల ఎన్నడూ లేనంతగా శతఘ్నుల వర్షం కురిపిస్తూ, అక్కడ నుంచి జనాల్ని ఖాళీ చేయమంటున్న ఇజ్రాయెల్ దక్షిణ ప్రాంత ప్రధాన నగరమైన రాఫాపై దాడికి సర్వసన్నద్ధమవుతుండడం తాజా విషాద పరిణామం. పశ్చిమాసియాలోని ఈ సంక్షోభం అంతకంతకూ పెద్దదవుతూ వచ్చింది. ఇరాన్ సైతం ఇటీవల ఇజ్రాయెల్‌తో ఢీ అనడం పర్యవసానాలపై ప్రపంచం భయపడాల్సిన పరిస్థితి తెచ్చింది. పాలెస్తీనా శరణార్థులకు ఉద్దేశించిన ఐరాస సహాయ సంస్థ (యూఎన్ఆర్‌డబ్ల్యూఏ) ఉన్నా దానికిప్పుడు నిధులు లేని దుఃస్థితి. ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడికి ఆ సంస్థ సిబ్బంది కొందరు సహకరించారని ఇజ్రాయెల్ ఆరోపించింది. దాంతో ఆ సంస్థకు సహాయం అందిస్తున్న 16 దాతృత్వ దేశాలు నిధులు నిలిపివేశాయి. పర్యవసానంగా 45 కోట్ల డాలర్ల మేర నిధుల లోటు ఏర్పడి, వేలాది పాలెస్తీనియన్లు ఈ యుద్ధకాలంలో ఆకలిదప్పులతో అలమటిస్తున్నారు. అయితే ఇజ్రాయెల్‌వి నిరాధార ఆరోపణలని స్వతంత్ర పరిశీలనలో ఈ వారమే తేలింది. అమెరికా సహా ఇతర దేశాలు మానవతా అవసరంగా గుర్తించి, నైతిక బాధ్యతతో యుఎన్ ఆర్‌డబ్ల్యూఏకు ఆర్థిక సాయం పునరుద్ధరించాలని అరబ్ లీగ్ తాజాగా డిమాండ్ చేస్తున్నది అందుకే. ఇజ్రాయెల్ భీకర దాడుల అనంతరం గాజాలోని ప్రధాన ఆస్పత్రుల వద్ద 300కు పైగా మృతదేహాలతో బయటపడ్డ సామూహిక భారీ సమాధుల దృశ్యాలు సహజంగానే అంతర్జాతీయ ప్రపంచాన్ని కుదిపివేస్తున్నాయి. ఇజ్రాయెలీ సైనికుల దాడుల్లో అంతర్జాతీయ మానవ హక్కుల ఉల్లంఘున యథేచ్ఛగా సాగిందడానికి సమాధుల్లో కట్టేసిన చేతులతో, వివస్త్రంగా కనిపిస్తున్న శవాలే ప్రత్యక్ష సాక్ష్యం. అనుమానాలకు తావిస్తున్న ఈ సమాధులపై పారదర్శకంగా, స్వతంత్ర దర్యాప్తు జరపాలని ఐరాస ఇప్పటికే డిమాండ్ చేసింది. యూరోపియన్ యూనియన్ సైతం బుధవారం అదే అభిప్రాయం వ్యక్తం చేయడం గమనార్హం. ఆగని ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో బాధిత పక్షం వైపు అంతర్జాతీయంగానూ క్రమంగా మొగ్గు కనబడుతోంది. పాలెస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తించడమే ప్రస్తుత సమస్యకు సత్వర పరిష్కారమని భావిస్తున్నవారి సంఖ్యా పెరుగుతోంది. గాజా సమస్య అంతకంతకూ మానవతా సంక్షోభంగా పరిణమిస్తుండడంతో తాజాగా జమైకా ప్రభుత్వం పాలెస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తిస్తున్నట్టు ప్రకటించడం విశేషం. పరస్పర గౌరవం, శాంతియుత సహజీవనమనే ఐరాస నియమావళి పట్ల నిబద్ధతే ఈ నిర్ణయానికి ప్రేరణ అని జమైకా పేర్కొంది. ప్రతి 10 నిమిషాలకూ ఓ పసివాడు చనిపోవడమో, గాయపడడమో జరుగుతున్న పాలెస్తీనాలో, ఇప్పటికి కనీసం 75 వేల టన్నుల పేలుడు పదార్థాల తాకిడికి గురై 62 శాతం ఇళ్ళు ధ్వంసమైన భూభాగంలో, ఆహార కరవుతో 11 లక్షల మంది అన్నమో రామచంద్రా అని అలమటిస్తూ రోజూ పదుల సంఖ్యలో ప్రాణాలు విడుస్తున్న ప్రాంతంలో... సత్వరమే సంక్షోభాన్ని పరిష్కరించి, శాంతి స్థాపన జరపకపోతే చరిత్ర మనల్ని క్షమించదు. ఒకప్పటి కీలకపాత్రధారి ఐరాస ప్రస్తుతం మాటలే తప్ప చేతలు లేక చేష్టలుడిగి చూస్తోంది. కాల్పుల విరమణకై ఈ ఆరునెలల్లో ఐరాస 4సార్లు తీర్మా నాలు చేసినా, అవన్నీ అగ్రరాజ్యాలు మోకాలడ్డడంతో వీగిపోవడం దురదృష్టం. ఐరాసలో అండగా నిలవడమే కాక, ఇజ్రాయెల్‌కు ఆయుధాలిస్తున్న అమెరికా ఆ దేశానికి ఇటీవలే 2600 కోట్ల డాలర్ల సాయం మంజూరు చేసి, శరణార్థులకేమో మొండిచేయి చూపడం పెద్దన్న ద్వంద్వనీతికి దర్పణం. గాజా పోరులో అమెరికా అధ్యక్షుడి విధానాలపై స్వదేశంలోనే నిరసనలు పెరిగాయి. పాలెస్తీనాకు అనుకూలంగా అమెరికాలోని అనేక విశ్వవిద్యాలయాల్లో వేలాది విద్యార్థులు వీధికెక్కడం విశేషం. పశ్చిమాసియాలో సమస్య పరిష్కారానికి అమెరికా, దాని భాగస్వాములు పాత కథ వదిలి, మళ్ళీ మథనం చేయాలి. భద్రత పరంగా ఇజ్రాయెల్‌కు ఉన్న ఆందోళనల్ని పోగొడుతూనే, పాలెస్తీనా ప్రజల ప్రత్యేక రాజ్య ఆకాంక్షను నెరవేర్చాల్సిన అవసరం ఉంది. ఈ ప్రయత్నాలు సఫలమయ్యేలా అటు ఇరాన్‌నూ భాగస్వామిని చేసి, శాశ్వత పరిష్కారానికై పాశ్చాత్య ప్రపంచం కృషి చేయాలి. ఇరాన్ సైతం పశ్చిమాసియాలో తన ప్రభావాన్ని విస్తరించుకోవడం కోసం లెబనాన్, గాజా, సిరియా, యెమన్‌లలో పరోక్ష శక్తులకు ఆయుధాలు సమకూర్చి, అండగా నిలిచే పని మానుకోవాలి. ఇలా పాముల్ని పాలుపోసి పెంచడం ఉద్రిక్తతల్ని పెంచే పాపమని గుర్తించాలి. ఈ ప్రాంతంలో 90 లక్షల మంది మన ప్రవాసులున్నందు భారత్ సైతం ఇజ్రాయెల్, అరబ్ దేశాలతో సత్సంబంధాల రీత్యా కీలక భాగస్వాముల్ని ఒక దగ్గరకు చేర్చి, పరిష్కారానికి యత్నించాలి. వాణిజ్యంలో, ఇంధన సరఫరాలో కీలకమైన పశ్చిమాసియాలో శాంతి నెలకొంటేనే... ప్రపంచం సుభిక్షంగా ఉంటుంది.

# కూటమిని నమ్మొద్దు...

- పట్టణాన్ని అభివృద్ధి చేసింది తమ ప్రభుత్వమే..
- కోటీ లీటర్ల మంచినీటి సామర్థ్యాన్ని రెండు కోట్ల 80 లక్షలకు పెంచాం...
- పట్టణంలో ప్రతి వార్డును అభివృద్ధి చేశాం...
- ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్..

భీమవరం ,ఏప్రియల్ 29 (రాయల్ జర్నలిజం):ఎన్నికలు వచ్చినప్పుడల్లా కూటమి పేరుతో కొంతమంది ఎన్నికలలో పోటీ చేసి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని, దయచేసి ప్రజలు కూటమిని, వారిచ్చే హామీలను నమ్మొద్దని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆయన పట్టణంలోని 20, 18, 19, 16, 3 వార్డులలో ఆయన పర్యటించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరం పట్టణాన్ని అభివృద్ధి చేసింది తమ ప్రభుత్వమేనని అన్నారు. ముఖ్యంగా పట్టణంలో 39 వార్డులు, ఉండగా, ప్రతి వార్డులో కూడా తాము చేసిన అభివృద్ధి కనిపిస్తుందని అన్నారు. ముఖ్యంగా పట్టణంలో ప్రతిరోజు ప్రజలకు అందించే కోటి లీటర్ల మంచినీటి సామర్థ్యాన్ని రెండు కోట్ల 80 లక్షల వరకు పెంచడం జరిగింది అన్నారు. అంతేకాకుండా 2053 సంవత్సరాన్ని లక్ష్యంగా చేసుకుని అమృత పథకం మూడో విడతలో 48 కోట్ల నిధులను మంజూరు చేయించి చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు.



పట్టణంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలను పంపిణీ చేశామని, లబ్ధిదారులు గృహాలను కూడా నిర్మించుకుంటున్నారని అన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా రైల్వే అధికారుల సహకారంతో అండర్ టన్నెల్స్ ను నిర్మించడం జరిగింది అన్నారు. పట్టణంలో వైయస్సార్ హెల్త్ క్లినిక్లను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యాన్ని చేరువ చేశామని అన్నారు. మరో ప్రక్క వంద పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని చేస్తున్నామన్నారు. ఈ ఆస్పత్రి నిర్మాణం పూర్తయిన వెంటనే పాత ఆసుపత్రిని తల్లి బిడ్డల ఆసుపత్రిగా మార్పు చేయడానికి కూడా ప్రతిపాదన చేయడం జరిగింది అన్నారు. ఇలా ప్రతి అభివృద్ధి పనులు తాను చేయడం జరిగిందన్నారు. అయితే పదేళ్ల పాటు ఎమ్మెల్యేగా చేసిన రామాంజనేయులు అభివృద్ధికి దూరంగా ఉన్నారని, పేపర్ అడ్డం పెట్టుకుని కాలాన్ని వృధా చేశారని వ్యాఖ్యానించారు. కనీసం కరోనా సమయంలో కూడా ఆయనకు ప్రజలు గుర్తుకు రాకపోవడం శోచనీయమని అన్నారు. అటువంటి వ్యక్తి నేడు ఎన్నికల సమయంలో మరోసారి ప్రజల ముందుకి వచ్చి లేనిపోని హామీలను ఇస్తున్నారని, ఆ హామీలను వారు నెరవేర్చరు కాబట్టి ప్రజలు వాటిని నమ్మితే ఆ తర్వాత బాధపడాల్సి వస్తుందని ఆయన సూచించారు. ప్రజలు అభివృద్ధికి , సంక్షేమానికి తిరిగి పట్టం కట్టాలని ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గూడూరి ఉమాబాల ను ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తోట బోగయ్య, మెంటే బలరాం, భోగిరెడ్డి హనుమాన్, గోపిశెట్టి సుబ్బారావు, కోడె విజయలక్ష్మి, యుగంధర్, మాదిరెడ్డి శ్రీనివాస్, నందమూరి ఆంజనేయులు, రవిచంద్రశేఖర్, బొబ్బిలి రాము, గుత్తుల భాస్కర్, గంధం సీతారాం, మాదాసు రంగబాబు, షేక్ రబ్బాని తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్నికల వేళ ఓటర్లకు అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుంది

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఏప్రిల్ 29 : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల తుది జాబితాను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా విడుదల చేశారు. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ సోమవారం ముగియడంతో బరిలో ఉండే అభ్యర్థుల పేర్లను ఆయన అధికారికంగా ప్రకటించారు. అనంతరం అభ్యర్థులకు గుర్తింపు చిహ్నాలను కేటాయించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి మీడియా సమావేశం నిర్వహించారు. బాపట్ల జిల్లాలో 6,29,794 మంది పురుష ఓటర్లు ఉండగా, 6,61,841 మంది మహిళ ఓటర్లు, 81 మంది ఇతర ఓటర్లు ఉన్నారని జిల్లా ఎన్నికల అధికారి వెల్లడించారు. జిల్లాలో మొత్తంగా 12,91,716 మంది ఓటర్లు ఉన్నారని ఆయన తెలిపారు. ప్రస్తుతం బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గంలో 15 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారన్నారు. జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలతో కలుపుకొని మొత్తం 104 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని తెలిపారు. మే 13వ తేదీన ఎన్నికలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిల్లాలో 1,510 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 337 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక మైనవిగా గుర్తించామన్నారు. మొత్తంగా 68శాతం పోలింగ్ కేంద్రాలలో అంటే 1,030 పోలింగ్ కేంద్రాలలో వీడియోగ్రఫీ, వెబ్ క్యాస్టింగ్, మైక్రో అబ్జర్వర్లను నియమిస్తామన్నారు. అలాగే సంతనూతలపాడు నియోజకవర్గంలోని 128 పోలింగ్ కేంద్రాలలోనూ పై విధానాన్ని అమలు చేస్తామన్నారు. ఎన్నికల నిర్వహణ కొరకు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో డిస్పాచ్ సెంటర్, రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ సెంటర్ లు ఏర్పాటు చేశామని జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా తెలిపారు. ఎన్నికలకు అవసరమైన సిబ్బంది నియామకం పూర్తి చేశామన్నారు. వారికి మొదటి దశ శిక్షణ పూర్తి కాగా, మరోసారి మే నెల ప్రారంభంలోనే శిక్షణ ఇస్తామన్నారు. నూతనంగా ప్రవేశపెట్టిన హోమ్ ఓటింగ్ కొరకు దివ్యాంగులు, 85 సంవత్సరాలు దాటిన వారి నుంచి 955 దరఖాస్తులు అందాయన్నారు. విధుల్లో ఉండే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు వినియోగించు కోవడానికి ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ జిల్లాలో పనిచేస్తూ ఇతర జిల్లాలో ఓటు హక్కు ఉన్న వారికి బాపట్ల జిల్లా కేంద్రంలోనే ఓటు వేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. అత్యవసర సేవలలో ఉన్నవారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఎలాంటి సమస్యలు ఉత్పన్నంగాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నా మన్నారు. పగటి ఉష్ణోగ్రత అధికంగా నమోదవుతున్నందున ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రాల వద్ద షామ్యాన, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. దివ్యాంగుల కొరకు అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద వీల్ చైర్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్నికలు సజావుగా సాగడానికి మీడియా, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. సార్వత్రిక ఎన్నికలకు ముందస్తు భద్రత చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద భారీ స్థాయిలో పోలీస్ బలగాలను మోహరిస్తున్నావ న్నారు. సమస్యాత్మక గ్రామాలలో ముందు నుండే కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకున్నామని, కేంద్ర సాయుధ బలగాలతో పోలీస్ అధికారులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు. ప్రజలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలను ఎవరైనా భయభ్రాంతులకు గురి చేసినా, ప్రలోభాలకు గురి చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాత నేరస్తులను, రౌడీలను, అల్లర్లు సృష్టించడానికి అవకాశం ఉన్న మొత్తం 10,287 మందిని ఇప్పటి వరకు బైండోవర్ చేశామన్నారు. జిల్లా పరిధిలో మొత్తం 18 చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశామని, మూడు షిఫ్ట్ లలో 24 గంటల పాటు నిరంతరాయంగా వాహన తనిఖీలు చేస్తున్నామన్నారు. జిల్లాలో ఎన్నికల నియమావళి ఉల్లంఘించినందుకు ఇప్పటి వరకు 14 కేసులు నమోదు చేశామన్నారు. పూర్తిస్థాయి విచారణతో నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మే 13న జరగనున్న ఎన్నికలకు సుమారు 3,500 మంది పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం జిల్లాలో 1,500 మంది పోలీసులు బలగాలు ఉంటే, కేంద్రం నుంచి 1,000 మంది సాయుధ బలగాలు, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి పోలీసు బలగాలు వస్తాయన్నారు. ఈవీఎంలు తరలించే సమయంలో సాయుధ బలగాలతో ఎస్కార్ట్ ఏర్పాటు చేయనున్నా మన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం సుమారు రూ. 4.77కోట్ల విలువైన నగదు, వస్తువులు, అక్రమ మద్యం, ఆభరణాలు, బహుమతులు మొదలైనవి సీజ్ చేసినట్లు వివరిం చారు. ప్రజలు స్వేచ్ఛగా వారి ఓటు హక్కు వినియోగించుకునే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ

### రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గం128 రిటర్నింగ్ అధికారి రంగస్వామి

రాయల్ జర్నలిజం (రాయచోటి) ఏప్రిల్ 29 : రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం పూర్తిచేయడం జరిగిందని రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి రంగస్వామి తెలిపారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియను రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రంగస్వామి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా 128-రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 26.4.2024 నాటికి మొత్తం 18 మంది అభ్యర్థులు నామినేషన్లు అర్హత సాధించగా, అందులో ముగ్గురు అభ్యర్థులు తమ వ్యక్తిగత కారణాలు వల్ల, నామినేషన్లను ఉపసంహరించుకున్నారన్నారు. స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేసిన అబ్దుల్ ఖదీర్ హుస్సైని సయ్యద్, గడికోట విజయ భాస్కర్ రెడ్డి, పసపులేటి వెంకటరమణ, తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారన్నారు.కాగా, చివరకు 15 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు.

1. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరుపున షేక్ అల్లా బకాష్,
2. బహుజన సమాజ్ పార్టీ తరుపున బి . ఆంజనేయులు,
3. తెలుగుదేశం పార్టీ తరపున మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి,
4. వై ఎస్ ఆర్ సిపి పార్టీ తరుపున గడికోట శ్రీకాంత్ రెడ్డి,
5. ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ తరుపున ఎం. చిదంబరం రెడ్డి,
6. జాతీయ జనసేన పార్టీ తరుపున షేక్ జీలన్ బాష,
7. నవరంగ్ కాంగ్రెస్ పార్టీ తరుపున షేక్ దర్బార్ అలీ,
8. జై భరత్ నేషనల్ పార్టీ తరుపున జీ . మధు సుధన్,
9. అన్న వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున రేపన మనోహర్,
10. ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ తరుపున షేక్ శపాబుల్ బాష,
11. లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తరుపున ఎ. హరి కృష్ణ, స్వతంత్ర అభ్యర్థులుగా
12. వి. నరేష్ కుమార్ రెడ్డి,
13. షేక్ మహమ్మద్ గౌస్,
14. పి. వెంకట రమణ,
15. శ్రీకాంత్ రెడ్డి ఎన్నికల బరిలో ఉన్నారని రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి యు. రంగస్వామి తెలిపారు.

# సంక్షేమమే జగనన్నకు శ్రీరామ రక్ష

రాయల్ జర్నలిజం ( లక్కిరెడ్డిపల్లె ) ఏప్రిల్ 29 : ఆంధ్ర రాష్ట్రంలో పేద ప్రజలకు అందించిన సంక్షేమమే జగనన్నకు శ్రీరామరక్షగా నిలిచి రేపటి రోజున జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో మరో మారు జగనన్న ను ముఖ్యమంత్రిగా చేసుకోవడానికీ ప్రజలు సిద్ధంగా ఉన్నారని వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే, ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ,, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి సోదరుడు సుదీప్ కుమార్ రెడ్డి,,అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పందిల్లపల్లె పంచాయతీ పరిధిలోని బురుజుపల్లె ,,చలమకుట వాండ్లపల్లె,, జే వడ్డేపల్లె ,, పందిళ్ళపల్లి కస్పా,, సోమలవాండ్ల పల్లి,,దిన్నె పల్లె,, కోక్కంటివారిపల్లె, శ్రీరాంపురం,, కోతలగుట్టపల్లె ,, రాచపల్లెల, కుర్నూతుల గ్రామంలోనీ ఎగువ,, దిగువ వడ్డేపల్లి,, వెంకటరాజుగారి పల్లె , మంగళపల్లె లలో స్థానిక సర్పంచ్లు సుబ్బమ్మ,, రమణయ్య,,ఎంపీటీసీ సభ్యురాలు ఉదయగిరి ఎల్లమ్మ,,జగన్ మోహన్ రెడ్డి,,మాజీ ఎంపీటీసీ సభ్యులు రాజేంద్రనాథ్ రెడ్డి విజయభాస్కర్ రెడ్డి,,శివారెడ్డి ,,మాజీ కోఆప్షన్ సభ్యులు అజంతుల్లా లతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి రాయచోటి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి గడికోట



శ్రీకాంత్ రెడ్డిని,, రాజంపేట ఎంపీ వైఎస్ఆర్సిపి అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు,, వైఎస్ఆర్సిపి నాయకులు,, కార్యకర్తలు బాణాసంచా పేలూస్తు ,,గజమాలలు దృశ్యాలవాలతో వారికి ఘనంగా సత్కరించి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం టిడిపిని వేడి వైఎస్ఆర్ సీపీలో చేరిన పలువురుకి కండువాలు కప్పి రమేష్ కుమార్ రెడ్డి,,సుదీప్ కుమార్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి లు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమమే కాకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ముఖ్యమంత్రి జగనన్నకు మరొక అవకాశం కల్పిస్తే అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా చేస్తాడని అన్నారు. చంద్రబాబు మాదిరి అబద్దాలు చెప్పి ఎన్నికల్లో అమలు కానీ హామీలను గుప్పించి ఓట్లు దండుకునే రకం కాదని చంద్రబాబు మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేకనే జనసేన ,,బిజెపితో కూటమి ఏర్పాటు చేసుకుని అధికారంలోకి రావడానికి సూపర్ సిక్స్ పేరుతో అమలు కానీ హామీలను ఇస్తున్నారని ప్రజలు అన్ని గమనిస్తున్నారనే విషయం చంద్రబాబు గుర్తుపెట్టుకోవాలన్నారు. ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి లు రాయచోటి నియోజకవర్గం అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. రాయచోటి నియోజకవర్గం లోని అన్ని మండలాలు అభివృద్ధి చెందాలంటే మరో మారు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డికి ఎంపీ మిథున్ రెడ్డికి గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి,,సింగిల్ విండో ప్రెసిడెంట్ లు ఎర్రంరెడ్డి, సిద్దక.రామ చంద్రారెడ్డి,,ఎంపీటీసీ సభ్యులు పోలిరెడ్డి సుబ్బారెడ్డి, లక్ష్మీనారాయణ, జగన్మోహన్ రెడ్డి,, శంకర్ నాయుడు, సలహా మండలి సభ్యులు రవిరాజు,, గంగమ్మ ఆలయ మాజీ చైర్మన్ నరసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగన్ చరిత్ర హీనుడిగా కలకాలం నిలిచిపోతాడు



- కేసులు మాఫీ కోసం అబద్ధాలతో అధికారంలోకి
- మద్యపాన నిషేధమని చెప్పి సొంత బ్రాండ్లతో వ్యాపారం
- హనుమాజీపాలెంలో తెలుగుదేశం పార్టీ జనసేన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే ఏలూరి
- ఎమ్మెల్యే ఏలూరిని అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలి
- జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ విజయకుమార్ వెల్లడి

రాయల్ జర్నలిజం ( పర్చూరు ) ఏప్రిల్ 29 : ఓటు వేసిన ప్రజలను బానిసలుగా చూసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయని సీఎంగా చరిత్రలో నిలిచిపోతాడని తెలుగుదేశం జనసేన బిజెపి ప్రజా కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. సోమవారం హనుమోజిపాలెంలో జనసేన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ పర్చూరు నియోజకవర్గ జనసేన ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ తో ఎమ్మెల్యే ఏలూరి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో వైసిపి ప్రభుత్వం నిలువునా మోసం చేసిందన్నారు. తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలు, భిన్న సిద్ధాంతాలు కలిగిన పార్టీలు ఏకమవడానికి కారణం దుర్మార్గపు వైసీపీ పాలనను అంతం చేయడం కోసమే అన్నారు. వైసిపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి లేక రాష్ట్రం 10 సంవత్సరాలు వెనకబడి పోయిందన్నారు. ఇసుక మొదలుకొని మద్యం వరకు ఇష్టం వచ్చినట్లు దోచుకున్నారన్నారు. ఆంధ్రప్రదేశు రాజధాని లేని రాష్ట్రాన్ని చేశారన్నారు.పట్టిసీమ మర్చిపోయారు, ప్రజల జీవ నాడి పోలవరం ఆపేశారని మండిపడ్డారు. సాగుకు నీరు లేక ప్రజలకు తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఉచితంగా దొరికే ఇసుకను ఇష్టం వచ్చినట్లు అమ్మేసుకుని వేల కోట్లు సంపాదించారని పేర్కొన్నారు. కేసుల మాఫీ కోసం అబద్దాలతో అధికారంలోకి వచ్చి అభివృద్ధిని మరిచిపోయారన్నారు. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచక పోగా అప్పులు చేసి ప్రభుత్వాన్ని నడుపుతున్నారన్నారు. 2014-15 లో నాగార్జునసాగర్ కాలువలు తెలుగుదేశం పార్టీ 13 కోట్లతో మరమ్మత్తులు చేయించి రైతులకు సాగు నీరు అందించామన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం రైతాంగాన్ని పట్టించుకునే పరిస్థితిలో లేదన్నారు. తమ ఖజానా నింపుకోవడం కోసం ప్రభుత్వం నడుపుతున్నారే తప్ప ప్రజల కోసం ప్రభుత్వం పనిచేయడం లేదన్నారు. వైసీపీ ప్రభుత్వం సరైన వాటర్ రెగ్యులేషన్ నోటిఫికేషన్ ఇవ్వక రైతుల్లో అయోమయం నెలకొందని, ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిందన్నారు. ముఖ్యమంత్రి మొండి వైఖరి అహంభావం వల్ల రైతులకు సకాలంలో నీరు అందించలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఓటు వేసిన ప్రజలను బానిసలుగా చూసే జగన్ ,దుష్ట సంప్రదాయాన్ని తీసుకొచ్చాడని ఈ విధానాన్ని నిర్మూలించడానికి ఎండగట్టేందుకు తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి పార్టీలు కలిశాయన్నారు. ఈ ప్రభుత్వం వల్ల ఉపాధి లేక ఉద్యోగాలు లేక ప్రజలు వలసలు పోయే పరిస్థితి ఏర్పడిందని... ఈ పరిస్థితులు పోవాలని ఉద్దేశంతో ఈ మూడు పార్టీలు ఏకమయ్యాయన్నారు. ఈ దుష్ట ప్రభుత్వాన్ని ఇంటికి పంపించడంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ విజయకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పర్చూరులో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ని అఖండ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే ఏలూరి పనిచేశారని గుర్తు చేశారు. ఆత్మీయ సమావేశానికి జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ బాపట్ల సేవలు ప్రశంసనీయం




రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఏప్రిల్ 29 : స్థానిక రోటరీ కళ్యాణ మండపంలో రోటరీ ఇంటర్నేషనల్ డిస్టిక్ 3150 గవర్నరు డాక్టర్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి అఫీషియల్ పర్యటనలో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల విచ్చేసి సూర్యలంక తీరమునందు సముద్రం ఒడ్డున పర్యాటకుల సౌకర్యార్థమై 14 సిమెంట్ బల్లలను గవర్నరు, సీఐ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం రోటరీ కళ్యాణ మండపంలో జరిగిన సభలో జ్యోతి ప్రజ్వలన చేసి గవర్నర్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి మాట్లాడుతూ బాపట్ల రోటరీ క్లబ్ ప్రారంభించి 65 సంవత్సరం దాటిన ది, విశిష్టత కలిగిన క్లబ్ అని ఈ సంవత్సరం ఇప్పటి వరకు సుమారు 50 సేవా కార్యక్రమాలు చేసి ఉన్నారని చిన్న క్లబ్ క్యాటగిరి లో బెస్ట్ క్లబ్ గా అవార్డు రావడం ఖాయం అని చెప్పారు. బాపట్ల పట్టణంలో మరియు చుట్టుపక్కల ఉన్న 16 ఉన్నత పాఠశాల నుండి 2023- 2024 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులను సత్కరించటం జరిగినది. అలాగే వివిధ రంగాలలో నిష్ణాతులైన ప్రముఖులను సన్మానించారు. ఒకలగడ్డ రాధాకృష్ణమూర్తి హిందీ పండిట్, మన్నే శ్రీనివాసరావు ప్రముఖ రచయిత మరియు పరిశోధకులు, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి. శ్రీనివాసరావు, ప్రముఖ ఉపాధ్యాయులు భారతీయ రెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు బి ఎస్.నారాయణ బట్టు, ప్రధానోపాధ్యాయులు బత్తుల శివరామకృష్ణ, ప్రముఖ జర్నలిస్ట్ భాష, రామకృష్ణ సేవాసమితి కార్యదర్శి నటరాజన్, ఎలిమెంటరీఎడ్యుకేషన్ ఇన్నోవేటర్ శ్రీమతి సౌజన్య మరియు నిరుపేద మహిళలకు ముగ్గురుకు కుట్టు మిషన్లు, జిల్లా గ్రంథాలయముకు పది కుర్చీలు గవర్నరుచేతుల మీదుగా అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు డాక్టర్ రావూరి వీరరాఘవయ్య,కార్యదర్శి కోళ్లపూడి ఉపేంద్ర గుప్తా, కోశాధికారి వేజెండ్ల శ్రీనివాసరావు, అసిస్టెంట్ గవర్నర్ మోరిశెట్టి సుధీర్ కుమార్ రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల సభ్యులు పాల్గొన్నారు.

# రాలిపోయిన ఆసరా రత్నం

## వైసీపీ మేనిఫెస్టోలో కనిపించని డ్వాక్రా రుణమాఫీ - గొట్టిపాటి ఝాన్సీ



రాయల్ జర్నలిజం ( జే. పంగులూరు) ఏప్రిల్ 29 : మండలంలోని చందలూరు గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా సతీమణి గొట్టిపాటి ఝాన్సీ ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు, సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మోజారిటితో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా డ్వాక్రా రుణమాఫీ పథకాన్ని ముఖ్యమంత్రి జగన్ ఎత్తేశారని. గత ఎన్నికల ముందు నవరత్నాల్లో భాగంగా వైఎస్సార్ ఆసరా పేరుతో డ్వాక్రా రుణమాఫీ పథకం ప్రకటించి గత ఐదేళ్లలో నాలుగు విడతలుగా నామమాత్రంగానే చెల్లించారని,తాజాగా నిన్న ప్రకటించిన మేనిఫెస్టోలో డ్వాక్రా రుణమాఫీ మళ్లీ అమలుచేస్తామని చెప్పలేదని,అంటే గతంలో ప్రకటించిన నవరత్నాల్లో ఆసరా రత్నం రాలిపోయినట్టేనని రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 1.10 కోట్ల మంది డ్వాక్రా మహిళలకు జగన్ రెడ్డి మోసం చేయడమే నని అన్నారు. వైసీపీ నేతలు డ్వాక్రా రుణమాఫీ చివరి విడత నిధుల విడుదలకు ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా మండలాలు, పురపాలక సంఘాల వారీగా డ్వాక్రా మహిళలతో సమావేశాలు నిర్వహించి రుణమాఫీ పై విస్తృత ప్రచారం చేసి మళ్లీ డ్వాక్రా రుణమాఫీ చేయబోతున్నామని హామీ కూడా చాలాచోట్ల ఇచ్చారని. పెద్ద ఎత్తున రుణాలు తీసుకోవాలని డ్వాక్రా మహిళలకు చెప్పి తీరా మేనిఫెస్టోలో చేతులెత్తేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

**టిడిపి హయాంలోనే డ్వాక్రా మహిళలకు మేలు**

2019కి ముందు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం డ్వాక్రా మహిళలు తీసుకున్న రుణానికి రూ.5 లక్షల వరకు సున్నా వడ్డీ రాయితీని అమలు చేసింది. జగన్ అధికారంలోకి వచ్చాక దాన్ని రూ.3లక్షలకు, కుదించారు. మహిళల నెత్తిన రూ.90వేల కోట్ల అప్పుల కుప్ప గత ఎన్నికల ముందు పాదయాత్రలో డ్వాక్రామహిళల పై రూ.20వేల కోట్ల అప్పు ఉన్నట్టు ప్రచారం చేశారు. దీనికి అప్పటి టిడిపి ప్రభుత్వమే కారణమని జగన్ రెడ్డి చెప్పారని, ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా డ్వాక్రా మహిళల నెత్తిన రూ.90వేల కోట్ల అప్పు పెట్టిన జగన్ ప్రభుత్వం కారణం కాదా అని ప్రశ్నించారు, మహిళలందరూ వాస్తవాలను గ్రహించాలని కూటమి అభ్యర్థులకు పట్టం కట్టి మహిళా సాధికారత కోసం పాటుపడే టిడిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందామని ఝాన్సీ కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నేతలు కార్యకర్తలు గొట్టిపాటి అభిమానులు, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమెరికా యూనివర్సిటీ అధ్యక్షుడుగా పంగులూరు విద్యార్థి రోహిత్ సాయి



రాయల్ జర్నలిజం (జే పంగులూరు) ఏప్రిల్ 29 : అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ మాసాచూ సెట్స్ లో వెల్ఫే కి సంబంధించిన ఇండియన్ స్టూడెంట్ అసోసేషన్ కు జరిగిన ఎన్నికల్లో బాపట్ల జిల్లా జె పంగులూరు గ్రామానికి చెందిన రోహిత్ సాయి అధ్యక్షుడుగా ఘన విజయం సాధించాడు ప్రస్తుతం ఎ0 ఎస్ మొదటి సంవత్సరం చదువుతున్నారు ఈనెల 25న జరిగిన ఎన్నికల్లో 76 శాతం ఓటుతో ప్రత్యర్థి పై ఘనవిజయం సాధించాడు రోహిత్ తండ్రి బాచిన హనుమంతరావు కేంద్ర ప్రభుత్వం న్యాయవాదిగా ఏపీ హైకోర్టులో విధులు నిర్వహిస్తున్నారు రోహిత్ సాయి. ఎన్నికపై పంగులూరు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# ఒక్కసారి అవకాశం ఇస్తే లక్కిరెడ్డిపల్లి అభివృద్ధి చేసి చూపిస్తా



రాయల్ జర్నలిజం ( లక్కిరెడ్డిపల్లె ) ఏప్రిల్ 29 : ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ కుటమి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. లక్కిరెడ్డి పల్లె టౌన్ లో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. గ్రామస్తులు బాణా సంచాలు పేలుస్తూ గజ మాలలతో ఘన స్వాగతం పలికారు. ఆడపడుచులు కర్పూర హారుతులతో నీరాజనం పలికారు. గడపక గడపకు వెళ్లి టిడిపి అధినేత తీసుకువచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ పండగ వాతావరణంలో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. తమకు ఒక అవకాశం ఇవ్వాలని లక్కిరెడ్డిపల్లె ప్రజల రుణాన్ని తీర్చుకు ంటానని రాయచోటి నియోజకవర్గ ప్రజా, సంక్షేమాభివృద్ధికి పాటు పడతానని ప్రజలను కోరారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి రాయచోటి అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అయిన తనను రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి కి కమలం గుర్తుకు ఓటు వేసి ఆదరించాల్సిం దిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,గ్రామ ముఖ్య నాయకులు,టిడిపి కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కారంచేడు గ్రామ తెలుగుదేశం ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం



రాయల్ జర్నలిజం (కారంచేడు) ఏప్రిల్ 29 : కారంచేడు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పర్చూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యార్లగడ్డ అక్కయ్య చౌదరి సారాజ్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ టిడిపి అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావుని మరలా గెలిపించుకోవాలని అన్నారు. గ్రామంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో యువత జై ఏలూరి అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అభిమానులు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# టిడిపి మ్యానిఫెస్టో పై ప్రజలకు నమ్మకం శూన్యం

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఏప్రిల్ 29 : అధికారంలోనికి రావటం కోసం చంద్రబాబు నాయుడు పెట్టిన మేనిఫెస్టో ను ప్రజలెవరూ నమ్మరని, మా జగనన్న పేద ప్రజల కోసం పెట్టిన మేనిఫెస్టోను వాలంటరీ వ్యవస్థ ద్వారా అందజేస్తున్నందుకు ప్రజలందరూ ఎంతో నమ్మకంతో ఉన్నారని చల్లా రామయ్య అన్నారు. సోమవారం బాపట్ల జిల్లా వైసీపీ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్లా రామయ్య పట్టణంలోని 21వ వార్డు నుంచి 34 వార్డులలో వికలాంగుల కుటుంబాలను వారి ఇంటి వద్దనే కలిసి చంద్రబాబు నాయుడు పెట్టిన మేనిఫెస్టోను ప్రజలు ఎవరూ నమ్మట్లేదని, నేడు సీఎం జగన్ పేద ప్రజలకు వాలంటరీ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తుంటే చూసి ఓర్వలేక పప్పు బెల్లాలు లాగా ప్రజలందరికీ పంచుతున్నాడని మాట్లాడిన చంద్రబాబు నాయుడు మాటలను ప్రజలు మరిచిపోలేదని, అధికారంలో రావడం కోసం ఆయన పెట్టిన మేనిఫెస్టో ను ప్రజలెవరూ నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. అలాగే జగన్ పెట్టిన మేనిఫెస్టోను ప్రజలందరూ నమ్ముతున్నారని చల్లా రామయ్య తెలియజేశారు. మే 13 వ తారీకున జరగబోవు ఎన్నికలలో ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేసి బాపట్ల జిల్లా సాధకుడు కోన రఘుపతి ని మూడోసారి ఎమ్మెల్యేగా, రెండోసారి బాపట్ల ఎంపీగా నందిగం సురేష్ ని భారీ మెజారిటీతో గెలిపించుకోవడానికి మళ్లీ మన జగన్ ను సీఎంగా చేసుకోవటానికి మేమందరం సిద్ధంగా ఉన్నామని చల్లా రామయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లి సుబ్బారావు, దేవిరెడ్డి శ్రీనివాసరావు, చెక్కా లక్ష్మీ కోటేశ్వరరావు, పిన్ని బోయిన శ్రీనివాసరావు, కలగంటి సీతారావమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు విద్య ద్రోహం



రాయల్ జర్నలిజం ( జే. పంగులూరు ) ఏప్రిల్ 29 : మండలం లోని అరికట్లవారి పాలెం, జనకవరం గ్రామాలలో ఉమ్మడి కూటమి అద్దంకి నియోజకవర్గ అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కి మద్దతుగా మరియు బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్ కి మద్దతుగా అద్దంకి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు వలపర్ల సుబ్బారావు అధ్యక్షతన ఇంట్టింట ఎన్నికల ప్రసారం చేపట్టారు,దళితువాడల్లో 1,2 తరగతులను అంగనవాడిలను విలీనం చేచి ప్రధానిక పాఠశాలను రద్దు చేసినాడు జీవో నెంబర్ 107 విడుదలచేసి ప్రభుత్వమెడికల్ కళాశాలలాల్లో కన్వీనర్ కొట్ట తీసుకొచ్చి రిజర్వేషన్ ను రద్దు చేసినాడు దీనితో 1088సీడికల్ చిట్టులను కోల్పోయినారు జీవో నెంబర్ 707 తీసుకొచ్చి ఎయిడ్, అన్ ఎయిడ్ కాలేజ్ లో చదివే ఎం ఎస్ సి. ఎం. సీఈవో .ఎం .ఎం కాల్, ఎం బి ఎ కోర్సులకు పీజు ర్యంబర్స్ మెంట్ రద్దు చేసినాడు 17 వెళ్లుగా అమలుతూ దళిత విద్యార్థుల పోటీపారిక్షల శిక్షనకి ఎంతగానో ఉపయోదపడిన ఏపీ స్టడీ సర్కిల్స్ (అంబేద్కర్ స్టడీ సర్కిల్ )మూనివేయడం దళితలకు విద్యను దూరముచేయటమే అలాగే అంబేద్కర్ విదేశీ విద్య పథకం 3.5 వేళ్ళు అమలు చేయలేదు దళితుల ఆరాధ్య దైవమై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరును తొలగించి జగనన్న విదేశీ విద్య గా మార్చుకొన్న దళిత ద్రోహి జగన్ ఈ పథకం దొర చంద్రబాబు 2014, నుండి 2019 ఐదు వెళ్ళ కాలంలో మొత్తం 4923విద్యార్థులు లబ్బది పొందితే జగన్ రెడ్డి హయాంలో కేవలం 116మంది విద్యార్థులకు మాత్రమే లబ్ది చేకూరింది పేద విద్యార్థులకు బెస్ట్ అవాలబుల్ స్కూల్ పథకం రద్దు, ఎస్సీ విద్యార్థుల కు కార్పొరేట్ విద్యను దూరం చేసిన జగనరెడ్డి, ఇలాంటి దళిత విద్య ద్రోహిని రాబోయ్య ఎన్నికల్లో దళితులంతా ఎక్కమై ఇంటికి పంపిం దుకు ముందుకు రావాలి మే 13వ తేదీన జరుగునున్న ఎన్నికలలో సైకిల్ గుర్తు పై ఓటు వేసి మన గొట్టిపాటి రవికుమార్ నీ ఎంపీ. అభ్యర్థి కృష్ణప్రసాద్ ను అత్యధిక మెజార్టీ తో గెలిపించమని వారు కోరారు ఈ కార్యక్రమములో తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఎస్సీ కాల్ మంద అమోస్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వున్నం రవి కుమార్, అమర్తపూడి చిన్న, మండలపార్టీ మాజీ కార్యదర్శి.తెలగతోటి రాధాకృష్ణమూర్తి, ఎస్సీ కాల్. అధికార ప్రతినిధి. కొలకలూరి వెంకటరావు, దయ శేఖర్, ధనరాజుపల్లి శ్రీనివాసరావు,కొమ్ము పేతురు మరియు నాయుకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాపట్ల అభివృద్ధి కోనా రఘుపతి తోనే సాధ్యం



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఏప్రిల్ 29 : రాష్ట్రంలో ఉన్న పేద బడుగు బలహీన వర్గాలకు గత ఐదు సంవత్సరాలలో ఇచ్చిన సంక్షేమ పథకాలకు మరికొన్ని జోడించి సంక్షేమం వైపు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వారిని తోడుకొని వెళుతున్నారని కోనా రఘుపతి సతిమని కోనా రమాదేవి తెలియజేశారు. పట్టణంలోని 20వ వార్డు భీమావారి పాలెం లో సోమవారం కోనా రఘుపతికి మద్దత్తుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో పాల్గొన్న రమాదేవి కి వార్డు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. గడపగడపనా ఆమెను ప్రజలు ఘనంగా సన్మానించి కోనా రఘుపతి పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఇచ్చిన నవరత్నాలకు తోడు మరికొన్ని పథకాలను జోడించి పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం విశేషంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన మేనిఫెస్టో సైతం ఆ వర్గాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించారన్నారు. బాపట్లను ఎమ్మెల్యేగా కోన రఘుపతి ఐదు సంవత్సరాల కాలంలోని ఎంతో అభివృద్ధి చేశారని, రానున్న ఐదు సంవత్సరాల కాలంలో నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని మండలాలను గ్రామాలను అభివృద్ధి చేస్తారన్నారు. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా కోన రఘుపతి, ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం ఇంటింటికి తిరిగి ఓటు అడుగుతూ ప్రజలతో మమేకమయ్యారు. ఆమె వెంట భీమావారి పాలెం పెద్దలు లేళ్ళ రమేష్, లేళ్ళ శ్రీనివాసరావు ( అడ్వకేట్ ), లేళ్ళ వెంకటప్పయ్య, డేగల రాజేశ్వర రావు, తోటా బాబి, చల్లా సుధాకర్, కత్తి రమేష్, కళ్యాణం బాబ్జి, మిల్లు బాబు, వైసిపి నాయకులు చెన్నకేశవులు, మల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.



# 8 నెలలు మోసగించారు.. రూ.7 కోట్లు కొట్టేశారు

హైదరాబాద్: తనకొక స్వామీజీ తెలుసని.. విదేశాల్లో ఉన్న శిష్యులు ఆయనకు విరాళాలు పంపిస్తారని..పన్నుల కోసం ముందుగా పెట్టుబడి పెడితే 30శాతం వాటా పొందవచ్చని నమ్మించి ఓ ఘరానా ముఠా ఏకంగా రూ.7.18కోట్లు కాజేసింది. ఓ వ్యాపారిని 8 నెలలపాటు మోసగించడం ద్వారా ఆ సొమ్ము కొట్టేశారు. వివరాలివీ.. హైదరాబాద్ కొండాపూర్‌లో నివసించే వ్యాపారి(42) నల్గొండ జిల్లా దేవరకొండ మండలంలో హార్డ్‌వేర్ స్టోర్ నిర్వహిస్తున్నారు. అదే ప్రాంతానికి చెందిన ఘంటా యాదయ్య అలియాస్ గిరితో 2019లో పరిచయం ఏర్పడింది. ఇద్దరూ కలిసి స్థిరాస్తి వ్యాపారం నిర్వహించారు. 2023 ఆగస్టులో గిరి కొత్త ప్రతిపాదనను వ్యాపారి ముందుంచాడు. నల్గొండ జిల్లా హాలియా మండలం అనుముల గ్రామానికి చెందిన స్వామీజీ కేతావత్ దేవ్‌సింగ్ నాయక్ రాథోడ్ తనకు తెలుసని.. 40 దేశాల్లో స్థిరపడిన అతడి శిష్యులు రూ.కోట్లలో విరాళాలు పంపిస్తుంటారని చెప్పాడు. ముందస్తుగా చెల్లించాల్సిన పన్నులను కడితే 30శాతం వాటా దక్కుతుందని సూచించాడు. రూ.19.5కోట్లు విడుదలకు సిద్ధంగా ఉన్నట్లుగా ఆర్బీఐ పత్రాలు అంటూ కొన్ని నకిలీ కాగితాలు చూపించి నమ్మించాడు.గత ఏడాది ఒకసారి యూకే నుంచి విదేశీ ప్రతినిధి ఆగస్టిన్ హైదరాబాద్ రాడిసన్‌బ్లూ హోటల్‌కు వస్తున్నారని వెళ్లి కలుద్దామని గిరి చెప్పాడు. తర్వాత.. ఆగస్టిన్‌ను హైదరాబాద్ విమానాశ్రయంలో కస్టమ్స్ వర్గాలు ఆపినట్లు తెలిపాడు. రాథోడ్‌కు ఇచ్చేందుకు తెస్తున్న రూ.15కోట్ల విలువైన అమెరికా డాలర్లను కస్టమ్స్ అధికారులు అతడి బ్యాగ్‌లో గుర్తించి స్వాధీనం చేసుకున్నారని నమ్మించాడు. గత ఏడాది సెప్టెంబరు 16న ఆగస్టిన్ వ్యాపారికి ఫోన్ చేశాడు. లాయర్ అంటూ మోర్గాన్‌ను పరిచయం చేశాడు. డాలర్లను విడిపించేందుకు సొమ్ము బదిలీ చేయాలని అతడు బ్యాంక్ ఖాతా నంబర్లను ఇచ్చాడు. ఆగస్టిన్.. తన మేనేజర్ అంటూ జార్జిని వ్యాపారికి పరిచయం చేశాడు. తర్వాత నుంచి జార్జి ఫోన్లు చేస్తూ సొమ్ము ఎంత తొందరగా చెల్లిస్తే అంత త్వరగా డాలర్లను విడుదల చేసుకోవచ్చని వ్యాపారిని నమ్మించాడు. గత నెలలో రాథోడ్ ఫోన్ చేసి దిల్లీకి రావాలని వ్యాపారికి సూచించాడు.

ఆ సమయంలో అతడి పీఏగా పరిచయం అయిన కిరణ్.. పలుమార్లు వ్యాపారితో మాట్లాడాడు. మరోవైపు స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంకు మేనేజర్‌నంటూ మోర్ అనే వ్యక్తి వ్యాపారితో మాట్లాడాడు. రాథోడ్‌కు రూ.2కోట్లు విడుదలకు సిద్ధంగా ఉన్నాయని చెప్పి ఐదు విడతలుగా రూ.3-4లక్షల చొప్పున పన్నుల కింద జమ చేయించుకున్నాడు. రోజులు గడుస్తున్నా విరాళాలు అందకపోవడంతో గిరిని వెంటపెట్టుకొని వ్యాపారి ఈ నెల 13న దిల్లీ వెళ్లి రాథోడ్‌ను కలిశారు. విరాళాల గురించి ప్రశ్నించగా మరో రూ.7 లక్షల పన్ను చెల్లించాల్సి ఉందని చెప్పాడు. 'నేను త్వరలో నేషనల్ జ్యూట్‌బోర్డు ఛైర్మన్‌గా నామినేట్ అవుతున్నా. సునీల్‌కుమార్ అనే వ్యక్తి ఇందుకు సహకరిస్తున్నారు. నేను పదవి పొందిన తర్వాత విరాళాల విడుదల సులభమవుతుంది' అని చెప్పాడు. సునీల్‌కుమార్ బ్యాంకు ఖాతాకు డబ్బు బదిలీ చేయాలని వ్యాపారికి సూచించాడు. ఈమేరకు వ్యాపారి 14 విడతల్లో రూ.40లక్షలను సునీల్‌కుమార్‌కు పంపారు. అలా గత ఏడాది ఆగస్టు 16 నుంచి ఈనెల 3 వరకు 280 లావాదేవీల ద్వారా మొత్తం రూ.7,18,11,016 గిరి, రాథోడ్ ముఠా చెప్పిన వారికి వ్యాపారి బదిలీ చేశారు. అయినా ముఠా నుంచి సరైన స్పందన లేకపోవడంతో ఆయన సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులను ఆశ్రయించారు. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు ఆరంభించారు.

# ఏపీలో ముఖ్యమైన రైళ్లన్నీ రద్దు



అమరావతి : ఏపీలోని రైలు ప్రయాణికులకు ముఖ్యమైన సూచన.. కొరాపుట్-రాయగడ సెక్షన్‌లో భద్రతాపరమైన పనులు జరుగుతుండటంతో పలు రైళ్లను రద్దు చేయడంతో పాటు మరికొన్నింటి దారి మళ్లించి తిప్పుతున్నారు.ఈ నెల 29, మే 3, 6 తేదీల్లో విశాఖ-కొరాపుట్(18512), ఈ నెల 30, మే 4, 7 తేదీల్లో కొరాపుట్-విశాఖ(18511) బైవీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు రద్దయ్యాయి.ఏప్రిల్ 28 నుంచి మే 8వ తేదీ వరకు విశాఖ-కొరాపుట్(08546), ఏప్రిల్ 28 నుంచి మే 9 వరకు కొరాపుట్-విశాఖ(08545) రైళ్లు రాయగడ వరకు నడుస్తాయి. తిరుగు ప్రయాణంలో రాయగడ నుంచే బయలుదేరుతాయి. అలాగే ఈ నెల 28వతేదీ ఉదయం 10.15 గంటలకు బయలు దేరాల్సిన ఎస్ఎంవీ బెంగళూరు-జాషిది (22305) ఎక్స్‌ప్రెస్ 29వ తేదీ ఉదయం 6.45 గంటలకు బయలుదేరనుంది.విజయవాడ- కాజీపేట మార్గంలో ఇంజినీరింగ్ పనులు జరుగుతుండటంతో కొన్ని రైళ్లను బీబీనగర్, నల్గొండ, నడికుడి, పిడుగురాళ్ల, గుంటూరు మీదగా తిప్పుతున్నారు. విశాఖపట్నం ఎల్‌టీటీ- విశాఖపట్నం (18519)/(18520) రైలు ఈనెల 29 నుంచి మే 9వ తేదీ వరకు, తిరిగి మే 15 నుంచి 21వ తేదీ వరకు బీబీనగర్, నల్గొండ, నడికుడి, పిడుగురాళ్ల, గుంటూరు మీదుగా నడవనుంది.షాలిమార్-హైదరాబాద్- షాలిమార్ (18045)/ (18046) మే 2, 3, 8, 9, 20, 21 తేదీల్లో గుంటూరు మీదుగా రాకపోకలు సాగిస్తుంది. సికింద్రాబాద్- షాలిమార్- సికింద్రాబాద్ (07225)/07226) ఈనెల 29, మే 6, 20 తేదీల్లో సికింద్రాబాద్ నుంచి గుంటూరు మీదుగా విజయవాడ వెళుతుంది. ప్రయాణికులు ఈ మార్పులను దృష్టిలో ఉంచుకొని ప్రయాణానికి అనువుగా మార్పులు చేసుకోవాలని అధికారులు సూచించారు.

# పిఠాపురం బరిలోకి ఊహించని వ్యక్తి..! ఇంతకీ ఆయన ఎవరు..?




అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలు హీట్ పెంచుతున్నారు.. ఇక, పిఠాపురం.. ఏపీలో హాట్ సీట్. కూటమి నుంచి జనసేన అధినేత పవన్ కల్యాణ్ పోటీ చేస్తుంటే.వైసీపీ నుంచి ఎంపీ వంగా గీత బరిలో ఉన్నారు. ఇప్పుడు ఊహించని వ్యక్తి ఎంట్రీ ఇచ్చారు. పోటీకి తాను సై అంటూ బరిలోకి దిగాడు.. అయితే, నామినేషన్ల ఘట్టం ముగియడంతో నేతలంతా ప్రచారంలో దూసుకుపోతున్నారు. మే 13 పోలింగ్, జూన్ 4న ఫలితాలు రానున్నాయి. అయితే, పవన్ కల్యాణ్ పోటీలో ఉండటంతో.. అందరి దృష్టి పిఠాపురం నియోజకవర్గంపై పడింది. అయితే.. పవన్ కల్యాణ్‌ను మించి అటెన్షన్ గ్రాబ్ చేశాడో సామాన్యుడు. నామినేషన్లు వేసిన వారిలో ఏడిద భాస్కర్‌రావు ఉన్నాడని వినిపించగానే.. ఎవరాయన అంటూ ఆరా తీయడం ప్రారంభించారు.ఇంతకీ పిఠాపురంలోకి అనూహ్యంగా తెరపైకి వచ్చిన భాస్కర్‌రావు ఎవరు..? అంటే.. చెప్పులు కుట్టుకునే సాధారణ వ్యక్తి. పిఠాపురానికి చెందిన ఏడిద భాస్కరరావు డిగ్రీలో పొలిటికల్ సైన్స్ చదివారు. ఉద్యోగాలు కోసం ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. కుటుంబాన్ని పోషించుకునేందుకు పాదరక్షలు కుట్టే పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. తనలా చదువుకుని ఉద్యోగాలు లభించక.. నిరుద్యోగులుగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న యువతీ యువకుల కష్టాలను అందరికి తెలియజెప్పాలనే ఉద్దేశంతో పిఠాపురంలో ఇండిపెండెంట్‌గా బరిలోకి దిగారాయన. స్థానిక ప్రభుత్వ కాలేజీ వద్ద చెప్పులు కుట్టకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఒకవైపు చెప్పులు కూడుతూనే తన కుటుంబాన్ని పోషించుకుంటూ మరోవైపు తన చదువు కొనసాగించారు. చెప్పులు కుట్టుకుంటూనే అమెరికా ప్రెసిడెంట్‌గా పోటీ చేసిన అబ్రహం లింకన్‌ను ఆదర్శంగా తీసుకున్న భాస్కర్‌రావు.. స్థానికుడిగా తన నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానంటున్నారు. నియోజకవర్గంలోని సమస్యలేంటి.. వాటి పరిష్కార మార్గాలేంటి సూచిస్తూ.. రాసినవాటినే మేనిఫెస్టోగా చూపిస్తున్నారు భాస్కర్‌రావు. తాను కరెక్ట్ అనిపిస్తే.. తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు.

# వివాదాస్పద చట్టంపై వైసీపీ క్లారిటీ-బీజేపీ వల్లేనన్న ధర్మాన..!



అమరావతి : ఏపీలో వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన భూహక్కు చట్టం వివాదాస్పదంగా మారింది. భూయజమాన్య హక్కులు ఉన్నప్పటికీ పత్రాలను తమకు ఇవ్వకుండా తన దగ్గరే ఉంచుకోవడంపై లాయర్లతో పాటు భూముల యజమానులు మండిపడుతున్నారు.ఈ వ్యవహారం ఇప్పుడు ఎన్నికల వేళ జనంలోకి తీసుకెళ్లేందుకు విపక్షాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వైసీపీ సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు దీనిపై క్లారిటీ ఇచ్చారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలు చేయమని ఎప్పుడో చెప్పామని మాజీ రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు తెలిపారు.భూములపై కొత్త టైటిలింగ్ యాక్ట్ తీసుకురావాలన్నది కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం నిర్ణయమన్నారు. ఈ చట్టాన్ని తీసుకురావాలని రాష్ట్రాలపై కేంద్రం ఒత్తిడి తీసుకు వస్తూనే ఉందన్నారు. అదే బీజేపీతో టీడీపీ ఇప్పుడు జట్టుకట్టిందనని, ఇప్పుడు టైటిలింగ్ యాక్టు టీడీపీ నేతలు వక్రభాష్యాలు చెబుతోందన్నారు. దేశవ్యాప్తంగా ఆ దీనిపై ఏకాభిప్రాయం వచ్చిన తర్వాతే ఆలోచన చేస్తామన్నారు.న్యాయస్థానాల్లో దాఖలైన పిటిషన్లపై తీర్పుల తర్వాత మాత్రమే దీనిపై ఆలోచన చేస్తామని ధర్మాన ప్రసాదరావు తెలిపారు.అంతవరకూ యాక్టు అమలు చేయమని గతంలోనే స్పష్టంచేశామన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యక్ట్ అన్నది రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం కాదన్నారు. ఇది కాకుండా రైతులకు మేలు చేసేలా అనేక సంస్కరణలు చేశామని, సమగ్ర సర్వేద్వారా ఎంతో మేలు చేకూరుతోందన్నారు. అత్యాధునిక టెక్నాలజీని సర్వేకోసం వినియోగించామని, దీనివల్ల రికార్డులు అప్ టు డేట్ గా ఉంటాయని తెలిపారు.తాము ఇంత చేస్తుంటే విపక్షాలు, చేతకాని దద్దమ్మలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ధర్మాన మండిపడ్డారు. రైతులకోసం ఏరోజూ ఆలోచించని దద్దమ్మలు ఇలాంటి ప్రచారాలు చేస్తున్నారన్నారు. జగన్ భూములు తీసుకునేవాడా? భూములు పంచేవాడా? ఈ ఐదేళ్ల పాలనే చెప్తుందన్నారు. 26 లక్షల ఎకరాలపై నిరుపేదలకు సర్వహక్కులు కల్పించింది జగన్ కాదా అని ప్రశ్నించారు. అలాంటి జగన్ మీకు భూములు తీసుకునేవాడిలా కనిపిస్తున్నాడా అని అడిగారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎప్పుడైనా ఇలా జరిగిందా అన్నారు. ఇంత గొప్ప నాయకుడు ఎక్కడైనా ఉన్నాడా అని ప్రశ్నించారు.చుక్కల భూములను నిరుపేద రైతులకు పంచితే జగన్... మీకు భూములు లాక్కునేవాడిలా కనిపిస్తున్నాడా అని ధర్మాన అడిగారు. 31 లక్షల ఇళ్లపట్టాలు ఇచ్చిన జగన్ మీకు భూమిని లాక్కునేవాడిలా కనిపిస్తున్నాడా అని అడిగారు. రాష్ట్రంలో ప్రజలంతా అమయాకులని అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. మీరేం చెప్తే అది నమ్ముతారన్న భ్రమలో ఉన్నారా అని విపక్షాలను నిలదీశారు. మీ చేతిలో ఉన్నవి ఎల్లోమీడియా మాత్రమే, కాని ప్రజల చేతిలో ఫోన్ల రూపంలో కోట్లాది ఛానల్స్ ఉన్నాయన్నారు.నిజాలను వారే అందరికీ వివరిస్తారన్నారు.

# కొనసాగుతున్న ఆపరేషన్ చిరుత.. బోన్ లో మేక ను ఉంచి..




హైదరాబాద్ : శంషాబాద్ ఎయిర్పోర్ట్ లో ఆపరేషన్ చిరుత కొనసాగుతుంది. చిరుతను పట్టుకునేందుకు ఫారెస్ట్ అధికారులు రెండురోజులుగా శ్రమిస్తున్నారు.9 ట్రాప్ కెమెరాలు, ఒక బోన్ ఏర్పాటు చేశారు. బోన్ లో మేకను ఉంచి పులిని బంధించేందుకు ఫారెస్ట్ అధికారులు ప్లాన్ వేశారు. మరి ప్లాన్ వలలో చిరుత చిక్కుకుంటుందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నిన్న ఫెన్సింగ్ దూకుతుండటం కెమెరాలో రికార్డు అయ్యింది కానీ.. ఆ తరువాత చిరుత ఎక్కడికి వెళ్లింది, దాని ఆనవాలు అయితే కనిపించలేదు. అయితే శంషాబాద్ ఎయిర్ పోర్టు సమీపంలో కావడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. దీంతో రంగంలోకి దిగిన ఫారెస్ట్ అధికారులు చిరుతను పట్టుకునేందుకు కంటిమీద కునుకులేకుండా శ్రమిస్తున్నారు.ఎయిర్ పోర్ట్ తెల్లవారుజామున 3:30 గంటల ప్రాంతంలో శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గొల్లపల్లి వద్ద చిరుత ఎయిర్ పోర్ట్ ప్రహరీ నుండి దూకడం.. చిరుతతో పాటు రెండు చిరుత పిల్లలు కూడా సంచరిస్తున్నట్లు ఎయిర్పోర్ట్ అధికారులు గుర్తించారు. ఎయిర్ పోర్ట్ ప్రహరీ దూకుతుండగా ఫెన్సింగ్ వైర్లకు చిరుత తగలడంతో ఎయిర్ పోర్ట్ కంట్రోల్ రూమ్ లో అలారం మోగడంతో.. కంట్రోల్ రూమ్ సెక్యూరిటీ అధికారులు అప్రమత్తమయ్యారు. సీసీ కెమెరాలను పరిశీలించడంతో చిరుత సంచరించినట్లు గుర్తించారు. చిరుతతో పాటు రెండు చిరుత పిల్లలు ఉన్నట్లు కెమెరాలో రికార్డు అయ్యింది. అటవిశాఖ అధికారులకు సమాచారం అందించడంతో ఎయిర్ పోర్ట్ లోకి చేరుకున్న అటవిశాఖ అధికారులు చిరుతను బంధించేందుకు ఏర్పాటులో పడ్డారు.చిరుత కదలికలను పరిశీలించేందుకు సీసీ కెమెరాలు, బోన్ లు ఏర్పాటు చేశారు అటవీశాఖ అధికారులు. దాదాపు మూడేళ్ల క్రితం చిరుతపులి విమానాశ్రయం గోడపై నుంచి దూకిన ఘటన అక్కడి సీసీటీవీ కెమెరాల్లో రికార్డయింది. చిరుత విమానాశ్రయం గోడ దూకి గోల్కొండ, బహదూర్ గూడ వైపు వెళుతున్నట్లు కనిపించింది. కాగా.. ఇప్పుడు మరోమారు శంషాబాద్ ఎయిర్‌పోర్టు పరిసరాల్లో చిరుత సంచారం ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుంది. రెండు రోజులుగా చిరుత కోసం ఫారెస్ట్ అధికారులు గాలిస్తున్నారు. ట్రాప్ కెమెరాల్లో చిరుత సంచరించినట్లు తెలిస్తే%ొ% అదే ప్రాంతంలో ఈరోజు ఫారెస్ట్ అధికారులు చిరుత కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# హైకమాండ్‌కు బిగ్ షాక్: చివరి నిమిషంలో నామినేషన్ ఉపసంహారణ




న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా మూడో విడత లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు సమాయాత్తమౌతోన్న కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. మొన్నటికి మొన్న గుజరాత్‌లోని సూరత్‌కు చెందిన పార్టీ అభ్యర్థి నామినేషన్ తిరస్కరణకు గురి కావడం, ఆ వెంటనే ఆయన భారతీయ జనత పార్టీలో చేరడం చకచకా జరిగిపోయింది.ఇప్పుడు మళ్లీ అలాంటి ఉదంతమే మధ్యప్రదేశ్‌లో చోటు చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అక్షయ్ కాంతి బమ్.. చివరి నిమిషంలో తన నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకున్నారు. ఈ మధ్యాహ్నం రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లి..నామినేషన్ పత్రాలను వెనక్కి తీసుకున్నారు. ఆ సమయంలో అక్షయ్ వెంట బీజేపీ శాసన సభ్యుడు రమేష్ మెండోలా ఉన్నారు.నామినేషన్ పత్రాలను వెనక్కి తీసుకున్న కొద్దిసేపటికే ఆయనను బీజేపీలోకి ఆహ్వానించారు మధ్యప్రదేశ్ పార్టీ సీనియర్ నాయకుడు కైలాష్ విజయ్‌వర్గీయ. ఈ మేరకు తన అధికారిక ఎక్స్ అకౌంట్‌లో ఓ కామెంట్ పోస్ట్ చేశారు. గతంలో అక్షయ్‌తో ఒకే కారులో ప్రయాణించినప్పుడు తీసుకున్న ఫొటోను తన ట్వీట్‌కు జత చేశారు.అక్షయ్ తన నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకోవడంతో ఇండోర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి లేకుండా పోయారు. గెలిచే సత్తా ఉన్న స్వతంత్ర అభ్యర్థికి కాంగ్రెస్ మద్దతు ఇస్తుందని, ఆయన తరఫున ప్రచార కార్యక్రమాలను నిర్వహించవచ్చని తెలుస్తోంది. ఈ నెల 25వ తేదీ నాటికే నామినేషన్లను దాఖలు చేసే గడువు ముగిసింది.ఇండోర్.. బీజేపీకి గట్టిపట్టు ఉన్న నియోజకవర్గం. లోక్‌సభ మాజీ స్పీకర్ సుమిత్ర మహాజన్ సొంత నియోజకవర్గం ఇది. వరుసగా ఎనిమిది సార్లు ఆమె ఇక్కడి నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 2019 ఎన్నికల్లో శంకర్ లల్వాణి ఇండోర్ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఇప్పుడు కూడా ఆయనే పోటీలో ఉన్నారు.గట్టి పోటీ ఇస్తాడనుకున్న అక్షయ్ తన నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకోవడంతో కాంగ్రెస్‌లో అయోమయ పరిస్థితి నెలకొంది. ఇదివరకు సూరత్‌లో కూడా కాంగ్రెస్ ఇలాంటి చేదు అనుభవాన్నే ఎదుర్కొన్న విషయం తెలిసిందే. పార్టీ అభ్యర్థిగా నీలేష్ కుంభానీ దాఖలు చేసిన నామినేషన్ తిరస్కరణకు గురైంది. ఆ వెంటనే ఆయన బీజేపీలో చేరారు.

# రాష్ట్ర ప్రజలకు వాతావరణశాఖ వార్నింగ్



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ఎండలు దంచికొడుతున్నాయి. ఎండ వేడిమి... వడగాల్పులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 9 దాటిందంటే చాలు భానుడి ప్రతాపంతో ప్రజలు బయటకురాలేకపోతున్నారు.అత్యవసర పరిస్థితుల్లో ఇళ్ల నుంచి బయటకు వెళ్లిన వారు ఎండ వేడిమికి గురై అనారోగ్యం పాలవుతున్నారు. మరోవైపు రాష్ట్రంలో వేడి గాలులు వీస్తున్నాయి. దక్షిణ, నైరుతి దిశ నుంచి వీస్తున్న పొడిగాలుల కారణంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతున్నాయి. రానున్న నాలుగు రోజుల్లో వడగాల్పుల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.సోమవారం ఆంధ్రప్రదేశ్‌లోని 47 మండలాల్లో తీవ్ర వడగాలులు, 15 మండలాల్లో వడగాలులు ఉంటాయని విపత్తుల నిర్వహణ శాఖ తెలిపింది. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య ఇళ్ల నుంచి బయటకు వచ్చే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు అధికారులు. అంతేకాదు.. మే 1వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర వడగాల్పులు వీస్తామని వాతావరణశాఖ హెచ్చరించింది. కొన్ని ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీ ల వరకు అధికంగా నమోదు అవుతాయని చెప్పింది.ఆదివారం రాష్ట్రంలోనే అత్యధికంగా నంద్యాల జిల్లా నందికొట్కూరు, కడప జిల్లా చాపాడులో 45.9, కర్నూలు జిల్లా గూడురులో 45.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయ్యింది. విజయనగరం జిల్లా రామభద్రపురంలో 45.2, పార్వతీపురం మన్యం జిల్లా మక్కువలో 45.1, పల్నాడు జిల్లా నరసరావుపేటలో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. 68 మండలాల్లో తీవ్ర వడగాలులు, 120 మండలాల్లో వడగాలులు వీచాయని వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. ప్రజలు వీలైనంతవరకు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇంట్లోనే ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

# అభ్యర్థికి రెండోసారి చాన్స్ ఇవ్వని నియోజకవర్గం ఎక్కడుందో తెలుసా?




విశాఖపట్నం: 1978లో ఏర్పాటైన ఆ నియోజకవర్గం ఇప్పటి వరకు ప్రతి ఎన్నికల్లో అక్కడ కొత్త ముఖాన్నే ఓటర్లు ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని మీలో ఎంతమందికి తెలుసు? అవును, అక్కడ ఒకసారి గెలిచిన వారికి మళ్లీ అవకాశం ఇవ్వలేదు.అదే పెందుర్తి. ఇటు విశాఖపట్నం, అటు అనకాపల్లి జిల్లాలలో విస్తరించివున్న ఉన్న ఈ నియోజకవర్గం ప్రత్యేకత అదే. ఇక్కడ మొత్తం ఓటర్ల సంఖ్య 3,03,581 కాగా గ్రామీణ, పట్టణ ప్రాంత ఓటర్ల కలయితో మిళితమై ఉండే ఈ నియోజకవర్గంలో ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో ఓటర్ల తీర్పు మిగతా నియోజకవర్గాల కంటే భిన్నంగానే ఉంది. అవును, పెందుర్తి నుంచి ఎవరు పోటీ చేసినా ఒకసారి మాత్రమే ఎమ్మెల్యేగా విజయం సాధించారు. రెండోసారి ఏ పార్టీలో నుంచి రంగంలోకి దిగినా ఓటమే ఎదురయ్యేది వారికి.అయితే కొన్ని దశాబ్ధాలుగా వస్తున్న ఈ ఆనవాయితీ ఈ 2024 ఎన్నికల్లో బ్రేక్ పడే సూచనలు మెండుగా కనిపిస్తున్నాయి. ఎందుకంటే? ఈ నియోజకవర్గంలో ఈ సారి ఎన్నికల్లో రంగంలోకి దిగిన వైకాపా, జనసేన అభ్యర్థులు ఇక్కడ ఆల్రెడీ ఎమ్మెల్యేలుగా పని చేసిన వారు కావడం విశేషం. ప్రధాన పార్టీలు కావడంతో వీరిద్దరిలోనే ఎవరో ఒకరు గెలుపొందే అవకాశం అయితే పక్కా. ఇక ఈ రెండు పార్టీలు కాకుండా బరిలో ఉన్న కాంగ్రెస్, ఇతర ఇండిపెండెంట్లు అభ్యర్థులు గెలుపొందే అవకాశం లేదు. కాబట్టి ఈసారి 'ఒక్కసారే ఛాన్స్' అనవాయితీ రికార్డ్ బ్రేక్ అయ్యే సూచనలు కనబడుతున్నాయి.పెందుర్తి నుంచి వైసీపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ బరిలో ఉండగా కూటమి అభ్యర్థిగా 2009లో ప్రజారాజ్యం పార్టీ నుంచి పెందుర్తి ఎమ్మెల్యేగా గెలుపొందిన పంచకర్ల రమేష్ బాబు జనసేన నుంచి పోటీలో ఉన్నారు. పెందుర్తి నియోజకవర్గంలో పెదగంట్యాడ, పరవాడ, సబ్బవరం, పెందుర్తి మండలాలు ఉన్నాయి. ఇందులో పెదగంట్యాడ, పెందుర్తి నగరాన్ని తలపిస్తే... పరవాడ, సబ్బవరం మండలాలు పూర్తి గ్రామీణ వాతావరణంతో ఉంటాయి. విశాఖ నగరంలో భూముల రేట్లు విపరీతంగా పెరిగిపోవడంతో, నగరానికి శివారు ప్రాంతంగా ఉన్న పెందుర్తిలో రియల్ ఎస్టేట్ ఎక్కువ జరుగుతూ ఉంటుంది. అదేవిధంగా పెందుర్తి నియోజకవర్గంలో ఉన్న పరవాడ ఫార్మా సిటీ వేలాది మందికి ఉపాధి కల్పిస్తోంది.

# పసిడి ప్రియులకు భారీ గుడ్ న్యూస్.. తగ్గిన బంగారం ధరలు

అమరావతి : ఇటీవల పెళ్లిళ్లు ఉండటంతో బంగారం ధరలు అమాంతం పెరిగి అందరినీ అయోమయంలోకి నెట్టేశాయి. అయితే గత కొద్ది కాలంగా పరుగులు పెడుతున్న బంగారం ధరలు నేడు తగ్గి పసిడి ప్రియులకు ఆనందాన్ని కలిగించాయి.దీంతో కొనుగోలు దారులు బంగారం కొనేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.నిన్నటి ధరలతో పోల్చుకుంటే నేడు బంగారం రేట్లు తగ్గాయి. 22 క్యారెట్ల బంగారంపై రూ. 300 తగ్గగా.. రూ. 66,550 ఉంది. అలాగే 24 క్యారెట్ల బంగారంపై రూ. 330 తగ్గడంతో.. రూ. 72, 600కి విక్రయిస్తున్నారు. ఇక కిలో వెండి ధరలు రూ. 87,500 స్థిరంగా కొనసాగుతున్నాయి. అయితే తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడలో బంగారం రేట్లు ఎలా ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం.

**హైదరాబాద్‌లో నేటి బంగారం ధరలు:**

22 క్యారెట్ల బంగారం ధర- రూ. 66,550

24 క్యారెట్ల బంగారం ధర- రూ.72,600

**విజయవాడలో నేటి బంగారం ధరలు:**

22 క్యారెట్ల బంగారం ధర- రూ. 66,550

24 క్యారెట్ల బంగారం ధర- రూ.72,600

# బెంగాల్ సర్కార్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఏం తేల్చిందంటే..!



న్యూఢిల్లీ : సందేశ్‌ఖాలీ ఘటనను కలకత్తా హైకోర్టు సీబీఐకి అప్పగించడాన్ని సవాల్ చేస్తూ పశ్చిమబెంగాల్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. సోమవారం న్యాయస్థానం దీనిపై విచారణ చేపట్టింది.తృణమూల్ కాంగ్రెస్ నేత షాజహాన్ భూకబ్జా, లైంగిక వేధింపులకు పాల్పడ్డరంటూ మహిళలు పెద్ద ఎత్తున ఆందోళనలు, నిరసనలు చేపట్టారు. దీంతో సందేశ్‌ఖాలీ ఘటన దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. అనంతరం ఈ ఆందోళనలకు బీజేపీ కూడా మద్దతు తెలిపింది. నిరసనలు తీవ్రం కావడంతో కలకత్తా హైకోర్టు ఆదేశాలతో నిందితుడు షాజహాన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం హైకోర్టు.. దర్యాప్తును సీబీఐకి అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ కేసును సీబీఐకి అప్పగించడాన్ని మమతా బెనర్జీ ప్రభుత్వం జీర్ణించుకోలేకపోయింది. పైగా దేశ వ్యాప్తంగా రెండో విడత పోలింగ్ జరిగిన సమయంలో తృణమూల్ కాంగ్రెస్ నేత ఇంటిపై సీబీఐ దాడులు చేసి భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకుంది. ఈ వ్యవహారం కూడా బెంగాల్ ప్రభుత్వానికి రుచించలేదు. దీంతో కలకత్తా హైకోర్టు ఆదేశాలపై ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సోమవారం విచారణ చేపట్టి జూలైకి వాయిదా వేసింది.ఇదిలా ఉంటే ఇటీవల ప్రధాని మోడీ పశ్చిమ బెంగాల్ పర్యటనలో భాగంగా సందేశ్ ఖాలీ బాధిత మహిళలను పరామర్శించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకుని ఆవేదన చెందారు. అంతేకాదు సందేశ్‌ఖాలీ బాధిత మహిళకు బీజేపీ లోక్‌సభ సీటును కూడా ప్రకటించింది. మొత్తానికి సందేశ్‌ఖాలీ ఇష్యూను బీజేపీ క్యాష్ చేసుకోవాలని చూస్తోంది.

# విశాఖకు చేరుకున్న ప్రపంచంలోనే అతిపెద్ద లగ్జరీ నౌక క్రూయిజ్ "ది వరల్డ్"



విశాఖపట్నం: విశాఖలో నిర్మితమైన అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్?కు మంచి ఆదరణ పొందింది. మొట్టమొదటిసారిగా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రైవేట్ యాజమాన్యంలోని క్రూయిజ్ "ది వరల్డ్" ఈరోజు లంగరు వేసుకుంది.విశాఖ పోర్ట్ సిటీ ఇదే మొదటి ప్రయాణం. ఏప్రిల్ 28 నుంచి రెండు రోజుల పాటు ఇది విశాఖ లోనే ఉండనుంది. భూలోక స్వర్గాన్ని తలపించే ఈ అత్యంత విలాసవంతమైన క్రూయిజ్ అంటార్కిటికాతో సహా ఆఫ్రికా, ఆస్ట్రేలియా, ఆసియా, అమెరికా ఖండాలలో పర్యటించనుంది. 2024 ప్రపంచయాత్రలో భాగంగా ఈ ప్రైవేటు క్రూజ్‌లో 80 మంది వివిధ దేశాల టూరిస్ట్?లు ఇందులో ప్రయాణం చేస్తున్నారు. ప్రస్తుతం వీరంతా విశాఖలో వివిధ పర్యాటక ప్రాంతాలను సందరిస్తున్నారు. ఇలా ప్రపంచస్థాయి టూరిస్ట్?లతో క్రూయిజ్ రావడంతో విశాఖ పోర్ట్ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని లిఖించిది.

**"ది వరల్డ్" ది ఘనమైన నేపథ్యం..**

2002లో ప్రారంభించబడిన ది వరల్డ్ క్రూయిజ్‌లో 167 అత్యంత విలాసవంతమైన నివాస గదులను కలిగి ఉంటుంది. ఇది ఇప్పటివరకు 120 కంటే ఎక్కువ దేశాలలో పర్యటించి 1,000కి పైగా పోర్ట్‌లను సందర్శించింది. ఈ క్రూయిజ్ యాజమాన్య బృందం కూడా 20 దేశాలకు చెందిన విభిన్న సమూహ యాజమాన్య పరిధిని కలిగి ఉంది. ది వరల్డ్?లో పర్యటించేవారు దాదాపు అందులో నివాసం ఉంటున్న వాళ్ళుగానే చూడల్సి ఉంటుంది. ఎందుకంటే వివిధ దేశాల సంస్కృతులు, అలవాట్ల మధ్య కాలం గడపాల్సి ఉంటుంది.

**సముద్రంలో తేలియాడే నగరం క్రూయిజ్..**

సముద్రంలోనే ఉండే ఈ కమ్యూనిటీని ప్రతి రెండు-మూడు సంవత్సరాలకు ఒకసారి ప్రపంచవ్యాప్తంగా పర్యటించేందుకు వీలుగా టూర్ ఉంటుంది. నిరంతర ప్రపంచవ్యాప్త ప్రయాణంలో ఉండే ఈ క్రూజ్ సముద్రంలో తేలియాడే నగరం?గా చెబుతున్నారు పర్యాటకులు. అత్యాధునిక సౌకర్యాలు, విలాసవంతమైన గదులు టూరిస్ట్‌లకు అత్యంత సానుకూల వాతావరణాన్ని కలిగిస్తుంది.

**విశాఖలో పర్యటించే ప్రాంతాలు ఇవే..**

విశాఖపట్నంలో రెండు రోజుల స్టాప్‌ఓవర్‌లో ఈ ప్రపంచ యాత్రికులు బౌద్ధ ప్రదేశాలతో సహా నగరంలోని కొన్ని ప్రముఖ పర్యాటక క్షేత్రాలను సందర్శిస్తారు. దీంతో పాటు ఈ ప్రాంత సాంస్కృతిక వారసత్వాన్ని అధ్యయనం చేస్తారు. ఓడలోని నివాసితుల కోసం భరతనాట్యం, కూచిపూడి సాంస్కృతిక ప్రదర్శన కూడా ప్లాన్ చేశారు నిర్వాహకులు.

**తిరుగు ప్రయాణం ఇలా..**

ఈ నౌక ఆదివారం ఉదయం 6.30 గంటలకు విశాఖపట్నం ఓడరేవులోకి ప్రవేశించింది. జనవరిలో అంటార్కిటికా, ఫాక్లాండ్ దీవులకు యాత్ర ప్రారంభించి డెస్టినీ సిటీకి ప్రస్తుతం చేరుకుంది. దక్షిణ అమెరికా తర్వాత వారు బ్యూనస్ ఎయిర్స్, రియో డి జనీరో, అగ్నిపర్వత దీవులను సందర్శించారు. విశాఖపట్నం నుండి సింగపూర్, మలేషియా, థాయ్‌లాండ్, కంబోడియా, వియత్నాం వైపు వెళ్లే ముందు ది వరల్డ్ పోర్ట్ బ్లెయిర్‌కు రేపు బయలుదేరుతుంది.

# గురుదక్షిణగా కారు.. అందజేసిన లేపాక్షి నవోదయ పూర్వవిద్యార్థులు



చిలకలూరిపేట గ్రామీణ: జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకునేలా స్ఫూర్తి నింపిన గురువుకు శిష్యులు రూ.12లక్షల విలువైన కారును బహుమతిగా అందజేశారు.పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం మద్దిరాల జవహర్ నవోదయ విద్యాలయలో బండి జేమ్స్ చిత్రలేఖనం ఉపాధ్యాయుడు. గతంలో అనంతపురం జిల్లాలోని లేపాక్షి నవోదయ, నెల్లూరు జిల్లా నవోదయలో బోధించి, 2016 నుంచి మద్దిరాల నవోదయలో పనిచేస్తున్నారు. ఏప్రిల్ 30తో ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడిని సత్కరించి గురుదక్షిణ ఇవ్వాలని లేపాక్షి నవోదయ పూర్వ విద్యార్థులు నిర్ణయించుకున్నారు. ఆదివారం మద్దిరాల నవోదయలో సన్మానోత్సవం ఏర్పాటు చేసి... కార్యక్రమం మధ్యలో ఓ కారు తెచ్చి జేమ్స్ దంపతులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నల్లూరి నరసింహారావు, అధ్యాపకులు బి.ఆదినారాయణ, లేపాక్షి పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు వేమనారాయణ, సంయుక్త కార్యదర్శి రాజారెడ్డి, సభ్యులు జేమ్స్ దంపతులను సత్కరించారు.

# జగన్ పాలనకు వైఎస్ పాలనకు పోలికే లేదు:వైఎస్ షర్మిల

అమరావతి : సీఎం జగన్ పాలనకు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనకు అసలు పోలికే లేదని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా షర్మిల మాట్లాడుతూ సీఎం జగన్ పై ఘాటు వ్యాఖ్యలు చేశారు.వైఎస్ఆర్ ఎప్పుడూ ప్రజల మధ్యలోనే ఉండేవారని చెప్పారు. కానీ జగన్ మాత్రం ఎప్పుడూ ప్రజలతో మమేకం కాలేదు. జగన్ పాలనలో మంత్రులకే అపాయింట్‌మెంట్ దొరకదు అని విమర్శించారు. మద్య నిషేధం అని చెప్పి ప్రభుత్వమే మద్యం అమ్ముతుంది. ప్రపంచంలో ఎక్కడా లేని బ్రాండ్స్ ఇక్కడే ఉన్నాయి. నాసిరకం మద్యం తాగి ప్రజలు చనిపోతున్నా పట్టించుకోవడం లేదని ఆమె మండిపడ్డారు. ఈ క్రమంలోనే పులి కడుపున పులే పుడుతుంది.. నాది వైఎస్ఆర్ రక్తం. ఎవరు అవునన్నా.. కాదన్నా నేను వైఎస్ షర్మిలా రెడ్డినే" అని ఆమె వ్యాఖ్యానించారు.

# తెరుచుకోని వందేభారత్ ఎక్స్‌ప్రెస్ డోర్లు.. గంట పాటు నిలిచిపోయిన రైలు



అమరావతి : వందేభారత్ ఎక్స్‌ప్రెస్.. ఇటీవల ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన ఈ రైలు.. దేశ వ్యాప్తంగా రైళ్లు అందుబాటులోకి వచ్చాయి. అత్యంత టెక్నాలజీతో రూపొందించిన ఈ రైలుకు అనూహ్య స్పందన వస్తోంది.అత్యంత వేగంగా ప్రయాణించే ఈ రైలు అతి తక్కువ సమయంలోనే గమ్యస్థానాలకు చేరుకుంటుంది. ఈ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ప్రయాణికుల రద్దీ పెరిగిపోయింది. అయితే ఈ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు మొదటి నుంచి సమస్యలు తలెత్తుతున్నాయి. ఇప్పుడు మరో సమస్య వచ్చిపడింది. అహ్మదాబాద్ నుంచి ముంబైకి బయలుదేరిన వందేభారత్ రైలు ఈరోజు ఉదయం 8.20 గంటలకు సూరత్ రైల్వే స్టేషన్‌కు చేరుకుంది.అయితే ఈ సమయంలో రైలు సూరత్ రైల్వే స్టేషన్‌లో గంట పాటు నిలిచిపోవాల్సిన పరిస్థితి వచ్చింది. డోర్లు తెరవకపోవడంతో ఎక్కువసేపు ఆగాల్సి వచ్చింది. ఇంతలో ప్రయాణికులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వచ్చింది. ఆ తరువాత తలుపులు ఓపెన్ కావడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే డోర్లు ఓపెన్ కాకపోవడంతో ప్రయాణికులు సుమారు గంటపాటు రైలులోనే ఉండిపోవాల్సి వచ్చింది. సాంకేతిక లోపం కారణంగా ఈ సమస్య తలెత్తినట్లు తెలుస్తోంది. చాలా సార్లు వార్తల్లోకెక్కిన వందే భారత్ రైలు.. ఇప్పుడు డోర్లు ఓపెన్ కాక మరోసారి వార్తల్లోకెక్కింది.

# రాయ్‌బరేలీ అభ్యర్థి ఖరారు.. ఏ క్షణంలోనైనా ప్రకటన!




న్యూఢిల్లీ : దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే రెండు విడతల పోలింగ్ ముగిసింది. మూడో విడత మే 7న జరగనుంది. ఇప్పటికే ఆయా పార్టీలు అభ్యర్థుల్ని ప్రకటించేశాయి.కానీ కాంగ్రెస్ మాత్రం రాయ్‌బరేలీ, అమేథీ స్థానాలను పెండింగ్‌లో పెట్టింది. ఈ రెండు స్థానాలు కాంగ్రెస్‌కు కంచుకోట లాంటివి.. అలాంటిది ఇప్పటి వరకూ ఈ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించలేదు. ఇదిలా ఉంటే శనివారం జరిగిన కాంగ్రెస్ కోర్ కమిటీ సమావేశంలో.. ఆ స్థానాలకు అభ్యర్థుల్ని ఖరారు చేసే బాధ్యతను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకు అప్పగించింది. ఇదిలా ఉంటే రాయ్‌బరేలీ ఎన్నికల నిర్వహణ కోసం 24 మంది సభ్యులతో కూడిన సమన్వయ కమిటీని ఏర్పాటు చేసింది.ఇదిలా ఉంటే ఈసారి సోనియాగాంధీ ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకున్నారు. దీంతో రాయ్‌బరేలీ స్థానం నుంచి ఎవరు పోటీ చేస్తారన్నదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అయితే రాయ్‌బరేలీ నుంచి ప్రియాంక గాంధీ పేరు దాదాపు ఖరారైనట్లుగా తెలుస్తోంది. ప్రియాంకనే రంగంలోకి దించాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఏ క్షణంలోనైనా ప్రియాంక పేరు ప్రకటించే అవకాశం ఉంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే.. రాయ్‌బరేలీ అభ్యర్థిని స్వయంగా ప్రకటిస్తారని సమాచారం. అలాగే అమేథీ సీటును కూడా ప్రకటించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే అమేథీ నుంచి రాహులే పోటీ చేస్తారా? లేదంటే ఇంకెవరైనా? పోటీ చేస్తారా? అన్నది తేలాల్సి ఉంది.సోనియా ఈసారి ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకున్నారు. ఆమె రాజస్థాన్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆరోగ్యరీత్యా ఆమె ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే ఉత్తరప్రదేశ్‌లో మాత్రం సోనియా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. 40 మందితో కూడిన స్టార్ క్యాంపెయినర్ల పేర్లను ఇటీవలే కాంగ్రెస్ ప్రకటించింది. ఇందులో సోనియా గాంధీ పేరు ఉంది.దేశ వ్యాప్తంగా ఏడు విడతల్లో పోలింగ్ జరుగుతోంది. ఇప్పటికే రెండు విడతల్లో పోలింగ్ ముగిసింది. తర్వాత మే 7న జరగనుంది. అనంతరం మే 13, 20, 25, జూన్ 1న పోలింగ్ జరగనుంది. ఎన్నికల ఫలితలు మాత్రం జూన్ 4న విడుదలకానున్నాయి. అన్ని పార్టీలు ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎవరికి వారే గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# జనసేనకు గ్లాసు గుర్తునే కామన్ సింబల్‌గా కేటాయించిన ఈసీ




అమరావతి : జనసేన పార్టీకి కామన్ సింబల్‌గా గ్లాసు గుర్తునే కేటాయించాల్సిందిగా ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు అన్ని జిల్లా కలెక్టర్లకూ కామన్ సింబల్ కేటాయింపుపై ఆదేశాలు పంపారు రాష్ట్ర ఎన్నికల అధికారి ఎంకే మీనా.కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ జనసేన పార్టీకే గ్లాసు గుర్తు కేటాయించేలా ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల గుర్తుల నిబంధనల్లోని పారా 10 బీ ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ గ్లాసు గుర్తు మాత్రమే కేటాయించేలా ఉత్తర్వులు జారీ అయ్యాయి. సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణకు చెందిన జైభారత్ నేషనల్ పార్టీకి కూడా టార్చిలైటు గుర్తును అన్ని నియోజకవర్గాల్లోనూ వర్తింప చేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో గ్లాసు గుర్తును ఫ్రీ సింబల్స్ జాబితాలో ఎన్నికల సంఘం పేర్కొంది.

# ఆరేళ్ల వయసున్న బుడ్డోడితో పోటీ పడుతున్నా : జో బైడెన్



న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు జో బైడెన్(85) వయసును ప్రస్తావిస్తూ మాజీ అధ్యక్షుడు ట్రంప్ అవహేళన చేస్తుంటారు. బైడెన్ తడబాటు, వయసు, మతిమరుపు వంటివి పేర్కొంటూ ఆయన కంటే తానే మెరుగైన అధ్యక్షుడవుతాయని చెబుతుంటారు.ట్రంప్ వయసు 77. అయితే, తాజాగా బైడెన్ కూడా ట్రంప్ వయసు ప్రస్తావనతో ఎద్దేవా చేశారు. తాను ఆరేళ్ల వయసున్న బుల్డోడితో పోటీ పడుతున్నాంటూ ట్రంప్ దుందుడుకు స్వభావాన్ని ఎత్తిచూపే ప్రయత్నం చేశారు.'అవును.. ఈసారి ఎన్నికల్లో వయసు కూడా ఓ అంశం. నేను ఓ ఆరేళ్ల బుద్డోడితో పోటీపడుతున్నా' అని సెటైర్ వేశారు. శ్వేతసౌధంలో జరిగిన కరెస్పాండెంట్స్ అసోసియేషన్ సమావేశంలో పాల్గొన్న బైడెన్ ట్రంప్‌పై చురకలు వేశారు. ఇజ్రాయెల్ - హమాస్ యుద్ధంపై అమెరికాలో నిరసనలు, అధ్యక్ష ఎన్నికల నేపథ్యంలో ఈ సమావేశం జరిగింది. ఇందులో సుమారు 3 వేల మంది జర్నలిస్టులు, సెలబ్రిటీలు, రాజకీయనేతలు పాల్గొన్నారు.మరోవైపు, ఇజ్రాయెల్ విషయంలో బైడెన్ తడబడినట్టు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక తన ప్రసంగం ఆసాంతం బైడెన్ ట్రంప్‌ను టార్గెట్ చేశారు. 'డోనాల్డ్ గత కొన్ని రోజులుగా గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఇది 'స్టార్మీ' వెదర్ (ప్రతికూల వాతావరణం) అనుకోవచ్చంటూ డోనాల్డ్ ట్రంప్ - స్టార్మీ డేనియల్స్ ఎఫైర్‌ను పరోక్షంగా ప్రస్తావించారు. ప్రజాస్వామ్యంపై దాడి చేయాలన్న తన ఉద్దేశాన్ని ట్రంప్ ఎప్పుడూ దాచుకోలేదు. తొలి రోజు నుంచే తాను డిక్టేటర్లా వ్యవహరిస్తానని ట్రంప్ అన్నారు. తమ మద్దతుదారుల తరపున ప్రతీకారం, ప్రాయశ్చిత్తం చేసుకుంటానని అంటున్నారు. గతంలో అధ్యక్షులు ఎవరైనా ఇలా మాట్లాడగా విన్నామా? ట్రంపు మనం సీరియస్‌గా తీసుకోవాలి. ఎనిమిదేళ్ల క్రితం ఇలాంటి వ్యాఖ్యలను ట్రంప్ సహజశైలిగా కొట్టిపారేవాళ్లం. ఇకపై అలా ఎంత మాత్రం చేయకూడదు. 'జనవరి 6 కాంగ్రెస్ దాడి' తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది" అని బైడెన్ వ్యాఖ్యానించాడు.

# పొన్నూరులో రూ.2,500 కోట్లకు పైగా సహజ వనరుల దోపిడీ: తెదేపా మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల

పొన్నూరు: ఐదేళ్ల జగన్ పాలనలో అంతా దోపిడీయేనని తెదేపా సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర విమర్శించారు. గుంటూరు జిల్లా పొన్నూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.పొన్నూరు నియోజకవర్గంలో రూ.2,500 కోట్లకు పైగా సహజ వనరుల దోపిడీ జరిగిందన్నారు. రేషన్ మాఫియా లారీకి అడ్డొచ్చాడని ఉద్యోగిని హతమార్చారని ఆరోపించారు. దళితులను ఎమ్మెల్యే కిలారు రోశయ్య బెదిరించి అనుమర్లపూడిలో వారి భూమి లాక్కొన్నారన్నారు. ఆయనపై సీఎం జగన్ ఇంతవరకు చర్యలు తీసుకోలేదని ఆక్షేపించారు. పొన్నూరును గంజాయి మాఫియాకు అడ్డాగా మార్చారని విమర్శించారు. పొన్నూరులో రోడ్డు విస్తరణ బాధితులకు ఇంతవరకు పరిహారం ఇవ్వలేదన్నారు.

# Defence Ministry signs contract worth Rs 8073 cr with HAL for acquisition of 34 advanced light helicopters

New Delhi [India],: Following the approval of the Cabinet Committee on Security (CCS), the Ministry of Defence signed two contracts for a combined value of Rs 8073.17 crore with Hindustan Aeronautics Limited ( HAL ), Bengaluru, on Wednesday, an official statement said.The contracts were signed for the acquisition of 34 Advanced Light Helicopters (ALH) Dhruv Mk III along with Operational Role Equipment for the Indian Army (25 ALHs) and Indian Coast Guard (09 ALHs) under the Buy (Indian-IDDM--Indigenously Designed, Developed and Manufactured) category, marking a significant move towards indigenisation in defence manufacturing. According to the Ministry of Defence, the ALH Dhruv Mk III UT (Utility), the Indian Army version, is designed for Search & Rescue, Troop Transportation, Internal Cargo, Recce/and casualty evacuation, ezc. It has proven its performance in high-altitude regions like Siachen Glacier and Ladakh.The ALH Mk III MR (Maritime Role), the ICG version, is designed for maritime surveillance and interdiction, search and rescue, rappelling operations, cargo and personnel transportation, pollution response using external cargo-carrying capability and medical casualty evacuation. It has proved its mettle even in adverse atmospheric conditions over sea and land.As per the statement, the project will generate an estimated 190 lakh man-hours of employment during its duration. It will also entail a supply of equipment from more than 200 MSMEs and 70 local vendors will be involved in the indigenization process, which is likely to have a positive impact on employment generation in this sector, thus furthering the vision of 'Aatmanirbhar Bharat'.

# Tata Motors to set up Rs 9,000 crore vehicle manufacturing hub in Tamil Nadu

